


# ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక




ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:360 సోమవారం 23-2-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీ పెంచేలా

# కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక సహకార ఒప్పందం.



















గుంటూరు లక్ష్యం న్యూస్:

- డాక్ సేవక్ సమ్మేళన్ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.
- ఈ సమ్మేళన్ కు హజరైన కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...

-గ్రామీణ డాక్ సేవకులను చూస్తుంటే నాకు పాతరోజులు గుర్తొస్తున్నాయి. మేం చదువుకున్న రోజుల్లో పోస్ట్ మేన్ పైనే ఆధార పడేవాళ్లం.

- ఎప్పుడు లెటర్ వస్తుందా..? అని ఎదురు చూసేవాళ్లం. మనీ ఆర్డర్ కోసం కూడా పోస్ట్ మేన్ కోసం ఎదురు చూసేవాళ్లం.

- ఏదన్నా కంప్లెయింట్ పెట్టాలన్నా పోస్టాఫీసుకు వెళ్తేవాళ్లం. అప్పట్లో టెలీ కమ్యునికేషన్ ఉండేది కాదు. ఏ వార్త రావాలన్నా పోస్టాఫీసే ఆధారం.

- డాక్ సేవకులు అందించే సేవలు దేశ స్థాయిలో నిలుస్తాయి.

- రాజమాతా వసుంధర రాజే సింధియాతో కలిసి పని చేశాను... ఎన్టీఆర్ అంటే వసుంధర రాజే ఎంతో అభిమానంగా ఉండేవారు.

-జ్యోతిరాదిత్య సింధియా తండ్రి మాధవరావు సింధియాతోనూ పనిచేశాను. చాలా సింపుల్ గా ఉంటారు.

-సింధియా అనే గ్రామం గాజువాకలో ఉంది. త్వరలోనే ఆ గ్రామాన్ని జ్యోతిరాధిత్య సందర్శించాలని కోరుకుంటున్నాను.

-డాక్ సేవకులకు 150 ఏళ్ల చరిత్ర ఉంది. స్వాతంత్ర్య పోరాటంలో పరోక్షంగా కీలకంగా పని చేశారు. స్వాతంత్ర్య సమరయోధులకు లేఖలు అందించేవారు.

-ఎంత టెక్నాలజీ వచ్చినా మానవత్వంతో పని చేసేది డాక్ సేవకులే. డాక్ సేవకులు లేకపోతే గ్రామీణ ప్రాంతంలో లాజిస్టిక్ వ్యవస్థ ఉండదు.

-1.64 లక్సల ఫోస్టాఫీసులు ఉన్నాయి. 3 లక్షల మంది గ్రామీణ డాక్ సేవకులు ఉన్నారు. 9,100 పోస్టాఫీసులు, 17 వేలకు పైగా సేవకులు మన రాష్ట్రంలో ఉన్నారు.

-సూపర్ 6 సూపర్ హిట్ అయ్యిందంటే దానికి కారణం డాక్ సేవకులే. 33 శాతం డీబీటీలు డాక్ సేవకుల ద్వారానే జరిగినందుకు అభినందిస్తున్నా.

-బ్యాంకింగ్ సేవలు, బీమా సేవలు, డీబీటీ, ఈ కామర్స్ సేవలు మీ ద్వారా అందుతున్నాయి.

-డాక్ సేవకుల డ్రస్ కోడ్ ను కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా డిజైన్ చేశారు... సమాజం కోసం పని చేస్తున్న డాక్ సేవకుల గౌరవం పెంపోందించేలా కేంద్ర మంత్రి వ్యవహరిస్తున్నారు.

-2047 నాటికి దేశం నెంబర్-1 స్థానంలో ఉండేలా నరేంద్రమోదీ పని చేస్తున్నారు. 2047 మొదటి స్థానానికి వెళ్తామని బలంగా విశ్వసిస్తున్నాను.

-భారత దేశం నెంబర్-1 స్థానంలో ఉండాలంటే డాక్ సేవకులూ అవసరం.

-మెషిన్లు, ఏఐ ద్వారా ఏ పనైనా జరుగుతుంది. కానీ మనిషి ఇచ్చే హ్యూమన్ టచ్ డాక్ సేవకులు మాత్రమే ఇవ్వగలరు.

-ఎక్కడికైనా ఒక పార్శిల్ వెళ్లాలంటే అది డాక్ సేవకుల ద్వారానే సాధ్యం.

-డాక్ సేవకులకు ఒక ఎలక్ట్రిక్ సైకిల్ ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరుతున్నా. దీని ద్వారా పొల్యూషన్ ఉండదు. ఒక వ్యాయామం కూడా అవుతుంది.

-బాగా చదువుకున్నవాళ్లు గ్రామాల్లో ఉండి ప్రజలకు సేవ చేసేందుకు పోస్టల్ జాబ్ చేస్తున్నారు.

-ఉత్తమ సేవలందిస్తున్న డాక్ సేవకులను అభినందిస్తున్నా. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ డబుల్ స్పీడ్ తో వెళ్తోంది.

-రాష్ట్రంలో సుపరిపాలనకు నాంది పలికాం. సర్టిఫికేట్లు వాట్సాప్ లో మనమిత్ర ద్వారా ఇస్తున్నాం. నేరుగా చేరవేయాలంటే దానికి డాక్ సేవకులే మార్గం.

-అతి శక్తివంతమైన ఆర్గనైజేషన్ వ్యవస్థ పోస్టల్ విభాగానిది. మీకు మంచి గైడెన్స్ ఇస్తే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనలో కీలకంగా ఉంటారు.

-గత ప్రభుత్వంలో పోలవరాన్ని గోదావరిలో కలిపారు. 2027 పుష్కరాల కంటే జాతికి అంకితం చేస్తాం.

-విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మేసే పరిస్థితికి వస్తే కేంద్ర సహకారంతో సమస్య పరిష్కరించాం. ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాట పడుతోంది. జనవరిలో రూ.54 కోట్ల లాభాలు కూడా గడించింది.

-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే మంచి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

-ఢిల్లీలో జరిగిన ఏఐ సదస్సుకు 80 దేశాలు వచ్చాయి. వ్యవసాయం, ఆరోగ్యం, పాడి పరిశ్రమ రంగంలో తీసుకొచ్చిన వాటిని ఆయా దేశాలు నేర్చుకునే పరిస్థితి వచ్చింది.

-మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో దేశ పరువు పోగొట్టేలా యూత్ కాంగ్రెస్ నేతలు అర్ధనగ్న ప్రదర్శనలు చేశారు.


-ఏఐ, టెక్నాలజీ కాంగ్రెస్ వారికి తెలీదు. ఇమేజ్ దెబ్బతీసే ప్రయత్నం చేయడం మంచిది కాదు. చెడు ప్రవర్తనలను మీరు ఖండించాలి-

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో

# డైనమాటిక్ టెక్నాలజీస్ ప్రతినిధుల భేటీ







అమరావతి లక్ష్యం న్యూస్:

సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో డైనమాటిక్ టెక్నాలజీస్ ప్రతినిధుల భేటీ అయ్యారు. డైనమాటిక్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఛైర్మన్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉదయంత్ మల్హోత్రా, ఎరోస్పేస్ విభాగం ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ & హెడ్ పీ. చలపతి, డైరెక్టర్ అహిల్యా మల్హోత్రా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆండ్రియా మిలానీ, సంస్థ యూరప్ వ్యాపార కార్యకలాపాల సీనియర్ ఎగ్జిక్యూటివ్ క్రిస్టినా లిడేగార్డ్ సీఎంతో జరిగిన సమావేశంలో ఉన్నారు. ఏవియేషన్ రంగంలో, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో తమ సంస్థ కార్యకలాపాలపై ప్రజంటేషన్ ఇచ్చారు. డిఫెన్స్ రంగంలో తమ సంస్థ అనుభవాన్ని వివరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు ఎపి ప్రభుత్వ విధానాలు, డిఫెన్స్, ఏరో స్పేస్ రంగంలో ఉన్న అవకాశాలను వివరించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు శాఖ కార్యదర్శి యువరాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో శ్రీవారి ప్రతిష్టను

## భూమాన దెబ్బతీయాలని చూస్తున్నాడు.

**- శ్రీ వారికి అన్యాయం తలపెట్టిన భూమాన లాంటి వ్యక్తిని ఆ వెంకటేశ్వర స్వామి ఊరికే వదలరు.**

**- నాడు తిరుమల మాడ వీధుల్లో జగన్ చెప్పులు వేసుకొని తిరిగాడు.. నేడు మండలిలో వాళ్ల సభ్యులతో శ్రీవారిని అవమానించాడు.**

**- కల్తీ నెయ్యి అంశం పక్కదారి పట్టించడానికి హెరిటేజ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.**

**- బుచ్చి రాం ప్రసాద్**

అమరావతి లక్ష్యం న్యూస్:

అధికారంలో ఉన్నప్పుడు శ్రీవారిని నిలువు దోపిడి చేసి... ఇప్పుడు అసత్య ప్రసారాలు, యాగాలు పేరుతో ప్రజలను.. భూమాన కరుణాకర్ రెడ్డి తప్పు దోవ పట్టిస్తున్నాడు. వరుస ప్రెస్ మీట్ ల పేరుతో పథకం ప్రకారం శ్రీవారి ప్రతిష్టను భూమన దెబ్బతీయాలని చూస్తున్నాడు. తిరుమల ప్రసాదంలో వాడే నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ నివేదిక రాగానే వైసీపీ నాయకులు కొత్త నాటకాలకు తెరలేపారు. హెరిటేజ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ.. అంశాన్ని పక్కదారి పట్టించాలని చూస్తున్నారు. ఇండపూర్ డెయిరీకి హెరిటేజ్ కొలుగోలుదారే గానీ సరఫరాదారు కాదు. గతంలో తిరుమల మాడ వీధుల్లో జగన్మోహన్ రెడ్డి చెప్పులు వేసుకొని తిరిగాడు. నేడు శాసన మండలిలో వైసీపీ సభ్యులు చెప్పులు వేసుకొని శ్రీవారి ఫొటోలు ప్రదర్శించారు. సైకో జగన్ స్క్రిప్ట్ ప్రకారమే వైసీపీ నాయకులు హిందు దేవుళ్లను అవమానిస్తున్నారు. వైసీపీ నాయకులకు హిందు దేవుళ్లు అంటే అసలు భయమే లేదు. హిందు భక్తుల మనోభావాలను కాపాడడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సిట్ నివేదిక ఆధారంగా నాడు కల్తీ నెయ్యి అంశంలో జరిగిన అవినీతిని మరింత బయట పెట్టేందుకు ప్రభుత్వం ఏక సభ్య కమీషన్ వేసింది. తిరుమలలో జరిగిన ప్రతీ అవినీతిని కూటమి ప్రభుత్వం వెలికి తీస్తుంది. ఆ భయంతోనే వైసీపీ నాయకులు నోటికి సహనం లేకుండా.. ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. భూమాన లాంటి జూనియర్ ఆర్టిస్టులతో కొత్త డ్రామాలు ఆడుతున్నారు. రాజకీయాలు కోసం వైసీపీ నాయకులు దేవుడితో ఆటలు ఆడుకుంటే హిందువులు చూస్తూ ఊరుకోరు. జగన్ రెడ్డి, భూమాన, వైవీ సుబ్బారెడ్డి హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.

**-బుచ్చి రాం ప్రసాద్, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్**




స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# కలెక్టరేట్‌లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'

- ప్రతీ వారం రెవెన్యూ క్లినిక్
  మండల కేంద్రాలు, మున్సిపాలిటీల్లోనూ అర్జీల స్వీకరణ
- 1100 కాల్ సెంటర్, ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడి

నరసరావుపేట లక్ష్యం న్యూస్:

జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10 గంటలు నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు కలెక్టరేట్ లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్య గురించి ఖచ్చితమైన మరియు పూర్తి వివరాలతో దరఖాస్తు చేయాలని సూచించారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు.

అర్జీదారులు గమనించాల్సినవి: సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అర్జీని సమర్పించాలి.గతంలో ఫిర్యాదు చేసిన వారు తప్పనిసరిగా పాత అర్జీ రసీదు తీసుకురావాలని సూచించారు.అర్జీలో పేరు, చిరునామా మరియు ఫోన్ నంబర్ స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.

**డిజిటల్ పర్యవేక్షణ:**

అర్జీదారులు తమ ఫిర్యాదు స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం కింది సౌకర్యాలను కల్పించిందని కలెక్టర్ వివరించారు:ూమీూ అలర్ట్: సమస్య పరిష్కారమైన వెంటనే అర్జీదారుని ఫోన్ నంబర్‌కు మెసేజ్ వస్తుంది.వాట్సాప్ & పోస్ట్: నోటీసులు, ఎండార్స్‌మెంట్లు వాట్సాప్ ద్వారా పంపడంతో పాటు, రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఇంటి చిరునామాకు కూడా పంపిస్తారు.

మున్సిపల్/మండల స్థాయిలో: జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా పీజీఆర్ఎస్ జరుగుతుంది. ప్రజలు తమ సమీప కేంద్రాల్లో ఫిర్యాదు చేయవచ్చు.

**'మీ కోసం' 1100 కాల్ సెంటర్:**

అర్జీదారులు కలెక్టరేట్‌కు రాకుండానే తమ సమస్యలను నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన 1100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించ వచ్చునని కలెక్టర్ సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీల స్టేటస్ తెలుసుకోవడానికి కూడా ఈ నంబర్‌కు కాల్ చేయవచ్చునని, అలాగే, meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా అర్జీలను సమర్పించవచ్చునని సూచించారు. జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు సత్వర పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్**

ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటలకు రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు.ముగ్గురు రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్లు తప్పనిసరిగా ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు హాజరై వినతులను స్వీకరిస్తారని తెలిపారు. అలాగే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించేందుకు సంబంధిత ఏఓ, డీటీ లు అందుబాటులో ఉంటారని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తమకు సంబంధించిన అన్ని రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు.రైతులు మరియు ప్రజలు తమ భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు-జగన్-పవన్




అమరావతి లక్ష్యం న్యూస్:ఏపి కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారిద్దరూ ప్రధాని నరేంద్ర మోదీకి ప్రచారకర్తలుగా, బీజేపీ ఎదుట బానిసలుగా మారారని, స్వప్రయోజనాల కోసం దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టే తోలుబొమ్మలని ఆమె తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబుది బీజేపీతో అధికారిక పొత్తు అయితే, జగన్‌ది అక్రమ పొత్తు అంటూ ట్వీట్ చేశారు. రాష్ట్రంలో బీజేపీ అంటే బాబు-జగన్-పవన్ అని, వీరంతా మోదీ కోసం పనిచేస్తున్నారని షర్మిల ఆరోపించారు.ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ... "ఏఐ సదస్సు వేదికగా ప్రధాని మోదీ ఒక చైనా రోబో బొమ్మను ప్రదర్శించి 70 దేశాల ముందు దేశ ప్రతిష్ఠను దిగజార్చారు. భారతీయ ప్రతిభను తొక్కిపెట్టి చైనా ఉత్పత్తులను చూపించి దేశానికి అవమానం తలపెట్టినప్పుడు చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడి నోళ్లు ఎందుకు పెగల్లేదు? అప్పుడు వారికి సిగ్గుగా అనిపించలేదా? కాంగ్రెస్ నిరసనలు తెలిపినప్పుడు మాత్రం వారి నోర్లు పెగిలాయి" అని వ్యాఖ్యానించారు. శాంతియుతంగా నిరసన తెలిపిన కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని, బాధ్యత గురించి బాబు, ఐక్యత గురించి జగన్ మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ దేశం కోసం పోరాడుతుంటే మద్దతివ్వాల్సింది పోయి, అధికార పక్షానికి వంత పాడటం సిగ్గుచేటన్నారు. "ట్రంప్ పర్యటన సందర్భంగా అమెరికా ప్రయోజనాల కోసం సున్నా సుంకాలకు ఒప్పుకొని భారత రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టారు. ఇది రైతాంగానికి మరణశాసనం లాంటి బ్లాక్ డీల్ అని, దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకరమని చెబుతూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ నిరసన తెలిపింది. ఈ వాస్తవాన్ని చంద్రబాబు, జగన్ అర్థం చేసుకోకపోవడం వారి అవివేకం" అని షర్మిల పేర్కొన్నారు.ప్రజల్లో కాంగ్రెస్‌కు మద్దతు పెరుగుతుండటం చూసి ఓర్వలేకే బీజేపీ తమ నిరసనకు ఉగ్రవాద కోణాన్ని అంటగడుతోందని, ఇది కేంద్ర ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆమె మండిపడ్డారు. మోదీ కాషాయ కామెర్లు సోకిన వారు ఇలా కాకుండా ఎలా మాట్లాడతారని ఆమె వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## తారకరత్న బతికుంటే ఇవాళ 43వ పుట్టినరోజు

అమరావతి లక్ష్యం న్యూస్:దివంగత నటుడు నందమూరి తారకరత్న 43వ జయంతి సందర్భంగా విజయసాయిరెడ్డి అతడిని స్మరించుకుంటూ భావోద్వేగ నివాళి అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. రాజకీయాలకు అతీతంగా ఉన్న వారి బంధుత్వాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన ఈ ట్రిబ్యూట్ ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది."ఈ రోజు మన మధ్య ఉండుంటే తారకరత్న 43వ పుట్టినరోజు జరుపుకునేవాడు. విధి అతడిని త్వరగా దూరం చేసినా, అతడి జ్ఞాపకాలు, చిరునవ్వు, ఆత్మీయత మన హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటాయి. మా కళ్ల ముందు లేకపోయినా, మా ఆలోచనల నుంచి ఎప్పటికీ దూరం కాదు. అతడి జయంతి సందర్భంగా తీవ్ర భావోద్వేగంతో, గౌరవంతో స్మరించుకుంటున్నాను" అని విజయసాయిరెడ్డి తన పోస్టులో పేర్కొన్నారు.విజయసాయిరెడ్డికి, నందమూరి తారకరత్న కుటుంబానికి మధ్య బంధుత్వం ఉన్న విషయం తెలిసిందే. తారకరత్న భార్య అలేఖ్యారెడ్డికి విజయసాయిరెడ్డి పెదనాన్న అవుతారు. 2023లో తారకరత్న గుండెపోటుతో ఆసుపత్రిలో చేరి, చికిత్స పొందుతూ కన్నుమూయడం తెలిసిందే.

## గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీ పెంచేలా

# కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక సహకార ఒప్పందం.

(మొదటిపేజీ తరువాయి )

సుమారు 5 లక్షల గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లకు ఫైబర్ కనెక్షన్లు అందించే లక్ష్యంతో అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్-ూాదీూ అమలు.

ఏపీలో ూాదీూ అమలుకు రూ. 2,432 కోట్ల మేర నిధుల విడుదలకు అంగీకరించిన కేంద్ర ప్రభుత్వం.

ూాదీూ కోసం ఆంధ్రప్రదేశ్ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ూూాదీ×ూ) పేరుతో ూూాఎ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.

డిజిటల్ భారత్ నిధి-రాష్ట్ర ప్రభుత్వం పరస్పర అంగీకారంతో నిధులు సమకూర్చి ప్రాజెక్టు అమలు చేసేలా చర్యలు.

సీఎం చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో డిజిటల్ భారత్ నిధి-ఏపీ ప్రభుత్వం మధ్య వీశీజ

వీశీజపై సంతకాలు చేసిన డిజిటల్ భారత్ నిధి అడ్మినిస్ట్రేటర్ శ్యామల్ మిశ్రా, రాష్ట్ర ఐ అండ్ ఐ శాఖ స్పెషల్ సీఎస్ ఎంటీ కృష్ణబాబు.

గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఇన్ఫ్రా బలోపేతం, గ్రామ పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించేలా సహకార ఒప్పందం.

రైట్ ఆఫ్ వే అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, క్షేత్ర స్థాయి సమన్వయానికి పూర్తి సహకారం అందించనున్న రాష్ట్ర ప్రభుత్వం.



రాష్ట్రవ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీలలో ప్రాజెక్టు అమలు చేసేలా ప్రణాళికలు.

1,692 ఫేజ్-× పంచాయతీల్లోని నెట్ వర్క్ ను అప్ గ్రేడ్ చేయడం, 11,254 ఫేజ్-××లోని గ్రామాల డిజటల్ కనెక్టివిటీని పూర్తి చేయడం... ఇక కొత్తగా ఏర్పడిన 480 గ్రామ పంచాయతీలకు కనెక్టివిటీ ఇచ్చేలా చర్యలు.

3942 గ్రామాల్లో డిమాండ్ ఆధారంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంచే అంశంపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.

డిజిటల్ కనెక్టివిటీ ద్వారా డిజిటల్ గవర్నెన్స్, ఆన్‌లైన్ విద్య, టెలిమెడిసిన్, డిజిటల్ చెల్లింపులు, ఈ-గవర్నెన్స్ వంటి సేవలను మరింత బలోపేతం చేసేలా ప్రణాళికలను రూపొందించిన ప్రభుత్వం.

# కపట ప్రేమతో ఇప్పుడు నీతులు చెబుతున్నారంటూ విమర్శ

అమరావతి లక్ష్యం న్యూస్:

ఢిల్లీలో జరిగిన ఇండియా ఏఐ సమ్మిట్‌లో యూత్ కాంగ్రెస్ నిరసనపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. పెట్టుబడుల వాతావరణాన్ని దెబ్బతీసిన జగన్ ఇప్పుడు దేశ ప్రతిష్ఠ గురించి మాట్లాడటం కపట ప్రేమను ప్రదర్శించడమేనని లోకేశ్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పోస్టు పెట్టారు. ఢిల్లీ ఏఐ సదస్సులో జరిగిన నిరసన దేశానికి తలవంపులు తెచ్చిందని, రాజకీయ విబేధాలున్నా ప్రపంచ వేదికపై దేశ గౌరవాన్ని కించపరచవద్దని జగన్ వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన లోకేశ్, జగన్ గతాన్ని గుర్తు చేస్తూ పలు ఆరోపణలు చేశారు. 'భారత్‌లో పెట్టుబడుల వాతావరణానికి అందరికంటే ఎక్కువ నష్టం కలిగించిన వ్యక్తి, ఇప్పుడు నకిలీ సానుభూతి ప్రదర్శిస్తున్నారు. ఈ కపటత్వం ఆశ్చర్యం కలిగిస్తోంది' అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ గతంలో తీసుకున్న పలు నిర్ణయాలను లోకేశ్ ఏకరువు పెట్టారు. 2017లో ఇన్వెస్ట్‌మెంట్ సదస్సును అడ్డుకునేందుకు విమానాశ్రయంలో ధర్నా చేశారు. 2019లో అంతర్జాతీయ పెట్టుబడిదారులతో కుదిరిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారు. 2020లో అమరావతిలో సింగపూర్ ప్రభుత్వం పెట్టాల్సిన పెట్టుబడులను అడ్డుకున్నారు. 2025లో ప్రభుత్వ నిధుల సమీకరణను నిలిపివేయాలని ఆర్‌బీఐకి లేఖ రాశారు.




ఇప్పుడు 2026లో ఏఐ సదస్సు ఘటనపై ఆందోళన చెందుతున్నట్లు నటిస్తున్నారని లోకేశ్ విమర్శించారు.

# సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు...



అమరావతి లక్ష్యం న్యూస్:

ఏపి ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి, సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్‌పై సస్పెన్షన్ వేటును మరోసారి పొడిగించింది. ఆయనపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణ ముగిసే వరకు లేదా ఆయన పదవీ విరమణ చేసే తేదీ వరకు (ఏది ముందైతే అది) సస్పెన్షన్ కొనసాగుతుందని స్పష్టం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.1993 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సునీల్ కుమార్ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఐడీ అడిషనల్ డీజీగా, ఆ తర్వాత సీఐడీ చీఫ్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో, అప్పటి నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజును కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారనే ఆరోపణలపై గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆయనపై క్రిమినల్ కేసు (క్రైమ్ నెం. 187/2024) నమోదైంది. ప్రస్తుతం ఈ కేసు ఏసీబీ కోర్టులో విచారణ దశలో ఉంది.ఈ కేసు దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో సునీల్ కుమార్‌ను తిరిగి సర్వీసులోకి తీసుకుంటే సాక్ష్యాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని, దర్యాప్తు పారదర్శకంగా సాగేందుకు సస్పెన్షన్ పొడిగింపు తప్పనిసరి అని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. వీటితో పాటు, ప్రభుత్వ అనుమతి లేకుండా 2020 నుంచి 2024 మధ్య పలుమార్లు విదేశాలకు వెళ్లడం, అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలపై కూడా ఆయన ఏసీబీ విచారణను ఎదుర్కొంటున్నారు.ఆల్ ఇండియా సర్వీసెస్ (డిసిప్లిన్ & అప్పీల్) రూల్స్, 1969లోని రూల్ 3(3) ప్రకారం ఈ పొడిగింపు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సునీల్ కుమార్ పదవీ విరమణ తేదీ 2026 జూన్ 30 కావడంతో, అప్పటివరకు కేసుల విచారణ పూర్తికాకపోతే ఆయన సర్వీసులో చేరకుండానే రిటైర్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# రాయలసీమ ప్రయోజనాలపై రాజీ లేదు

కర్నూలు: లక్ష్యం న్యూస్:

రాయలసీమ ప్రాంత ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని వైయస్‌ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. భవిష్యత్తులో కరువు ముప్పును నివారించాలంటే రాయలసీమ ఎత్తిపోతల పథకమే ఈ ప్రాంతానికి శరణ్యమని ఆయన పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని వైయస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ నేతలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎస్వీ మోహన్‌రెడ్డి, శ్రీదేవి తదితరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి , రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మిగిలిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు యుద్ధప్రాతిపాదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ప్రెస్‌మీట్‌లో ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే..:

వైయస్‌ఆర్ చలువే

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ముందుచూపుతో పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 44 వేల క్యూసెక్కులకు పెంచి రాయలసీమలోని ప్రతి రిజర్వాయర్‌ను నింపే అవకాశం కల్పించారు. ఆయన దూరదృష్టి వల్లే ఈ రోజు రాయలసీమలో కరువు ఛాయలు కనిపించడం లేదు. ఆయన కుమారుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మరో నాలుగు అడుగులు ముందుకు వేస్తూ, రాయలసీమలో ఎలాంటి కరువు రాకూడదనే లక్ష్యంతో శ్రీశైలం రిజర్వాయర్‌లో 800 అడుగుల నీటిమట్టం నుంచే పోతిరెడ్డిపాడు ద్వారా నీరు తీసుకునేలా రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. వైయస్ జగన్ ఐదేళ్ల పాలనలో విస్తృతంగా వర్షాలు కురవడంతో, నదీ ప్రవాహం పెరిగి, వైయస్ రాజశేఖరరెడ్డి కృషి ఫలితంగా రాయలసీమలోని చెరువులు నిండాయి. ప్రస్తుతం గండికోట, పైడిపాలెం, వెలుగోడు, తెలుగుగంగ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు సాధ్యమయ్యాయి.

రాయలసీమ ఎత్తిపోతల పథకమే శరణ్యం

భవిష్యత్తులో కృష్ణా నదిలో నీటి ప్రవాహం తగ్గిన పరిస్థితుల్లో రాయలసీమను ఆదుకునేది రాయలసీమ ఎత్తిపోతల పథకమే. తెలంగాణ రాష్ట్రంలో 800 అడుగుల నీటిమట్టం నుంచే అనేక ప్రాజెక్టులు నిర్మించుకుని, హైడ్రో ఎలక్ట్రిసిటీ సదుపాయాలతో రోజుకు సుమారు 6 టీఎంసీల నీటిని వినియోగించే అవకాశం ఉంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలం ప్రాజెక్టులో 840 అడుగులు దాటే వరకు నీటిని వినియోగించుకోలేని పరిస్థితి ఉంది. భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తితే తాగునీరు, సాగునీటి అవసరాలకు రాయలసీమ ఎత్తిపోతల పథకమే శరణ్యం, అందుకే ఆ ప్రాజెక్టును యుద్ధప్రాతిపాదికన వెంటనే పూర్తి చేయాలి.

చంద్రబాబు సమాధానం చెప్పాలి




తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ క్లోజ్‌డోర్ సమావేశంలో చంద్రబాబును ఒప్పించి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆపేశానని చెప్పారు. ఆ వ్యాఖ్యలపై చంద్రబాబు స్పందించాలి. రాష్ట్ర ప్రయోజనాలను తెలంగాణకు తాకట్టు పెట్టారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. వర్షాలు పుష్కలంగా కురుస్తున్న సమయంలో నీరు సముద్రపాలు కాకుండా కృష్ణా ప్రవాహం ఉన్నప్పుడే ఒడిసిపట్టుకోవాలి. కర్నూలు జిల్లాలో గుండ్రేవుల ప్రాజెక్టును పూర్తి చేస్తేనే ఈ ప్రాంతానికి మేలు జరుగుతుంది. 2029లో మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తాం.

మత రాజకీయాలు మంచివి కావు

టీడీపీ నాయకులు మాత్రమే హిందువులన్నట్లుగా మాట్లాడటం దురదృష్టకరం. వైయస్ జగన్ కుటుంబం క్రైస్తవ మతాన్ని ఆచరించినా, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుంది. వైయస్‌ఆర్ జిల్లాలో గండి ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి వైయస్ జగన్ హయాంలో రూ.30 కోట్లకు పైగా నిధులు కేటాయించారు. తిరుమల లడ్డూ అంశాన్ని రాజకీయ డైవర్షన్‌గా ఉపయోగిస్తున్నారు. చంద్రబాబు పాలనలో అవినీతి విపరీతంగా పెరిగింది.

లోకేష్ కొత్త డ్రామాలకు తెరలేపుతున్నారు. ప్రజల్లో మద్దతు కోల్పోయి డిన్నర్ మీటింగ్స్ నిర్వహిస్తున్నారు. పాలనపై దృష్టి పెట్టాలి. ప్రజలకు అవకాశం వస్తే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు.

ఆలస్యం చేస్తే సీమ ఏడారే: కాటసాని రాంభూపాల్‌రెడ్డి

2004లో వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాతే ఎస్‌ఆర్‌బీసీకి నీళ్లు వచ్చాయి. గోరుకల్లు, అవుకు రిజర్వాయర్లు నిండాయి. అంతకు ముందు టీడీపీ తొమ్మిదేళ్లు రాయలసీమ ప్రాజెక్టులను పట్టించుకోలేదు. వైయస్ జగన్ హయాంలో 800 అడుగుల నుంచి నీరు తీసుకునేలా రాయలసీమ ఎత్తిపోతల పథకం 80 శాతం పూర్తయింది. మిగిలిన పనులను చంద్రబాబు పూర్తి చేయకుండా తెలంగాణకు తాకట్టు పెట్టారు. అలసత్వం వహిస్తే రాయలసీమ ఎడారిగా మారుతుంది. గుండ్రేవుల ప్రాజెక్టును వైయస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే పూర్తి చేస్తుంది అని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి స్పష్టం చేశారు.

హిందుత్వాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయడం సిగ్గుచేటు: ఎస్వీ మోహన్‌రెడ్డి


2019లో గుండ్రేవుల ప్రాజెక్టుకు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీ నిలబెట్టుకోలేదు. రాయలసీమ ప్రయోజనాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రిని అడగలేరా? వైయస్ జగన్ హయాంలో నిర్మించిన ఇళ్ల ప్రారంభోత్సవాల్లో చంద్రబాబు కాళ్లకు బూట్లు వేసుకొని వెంకటేశ్వరస్వామి పటంతో పూజలు చేశారు. కృష్ణా పుష్కరాల సమయంలో అనేక గుళ్లు కూల్చివేశారు. చంద్రబాబు కూల్చిన గుళ్లను వైయస్ జగన్ తిరిగి నిర్మించారు. హిందుత్వాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అని ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు.

ఒక్క ప్రాజెక్టైనా పూర్తి చేశారా బాబూ? : మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి


వైయస్ రాజశేఖరరెడ్డి హయాంలో హంద్రీనీవా నిర్మాణం పూర్తై రైతులు లాభపడ్డారు. చంద్రబాబు ఇప్పటివరకు ఒక ప్రాజెక్టైనా పూర్తి చేశారా? 108, 104 వంటి పథకాలు వైయస్ రాజశేఖరరెడ్డి తీసుకువచ్చారు. లడ్డూ అంశంపైనా రాజకీయాలు చేస్తున్నారు. ఎన్నికల హామీల అమలుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. రాయలసీమ ఎత్తిపోతల

# సేవ మనిషిని శాశ్వతుడిని చేస్తుంది





- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు
- చాగంటికి తెలుగు వైభవ పురస్కారం ప్రదానం చేసిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు
- మాతృభాష పరిరక్షణకు కృషి చేయవలసిన సమయం ఆసన్నమైంది: చాగంటి
- మాతృ భాష పరిరక్షణ ఇంటి నుంచే ప్రారంభం కావాలి: చాగంటి
- ప్రతి ఇంట్లో భారత, భాగవత గ్రంధాలు పిల్లలతో చదివించాలి: చాగంటి
- కృష్ణారావు లాంటి మహనీయుల స్మరణ పాప దహన హేతువు:చాగంటి
- కృష్ణారావు విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన చాగంటి కోటేశ్వరరావు
















**అవనిగడ్డ: ఫిబ్రవరి 22 లక్ష్యం న్యూస్**

సేవ మనిషిని శాశ్వతుడిని చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. శనివారం సాయంత్రం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన చాగంటి కోటేశ్వరరావు అవనిగడ్డ వంతెన సెంటరులో కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయనకు మేళతాళాల మధ్య అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గాంధీ క్షేత్రంలో సభా వేదికపై ఆయన మాట్లాడుతూ మండలి వెంకట కృష్ణారావు లాంటి మహనీయుల స్మరణ పాప దహన హేతువు అన్నారు. కృష్ణారావు ఔన్నత్యం, సేవల గురించి భావితరాలకు చెప్పాలన్నారు. ఈ శతాబ్ది ఉత్సవాలు కృష్ణారావు సేవలకు నిదర్శనం అన్నారు. కృష్ణారావు లాంటి సేవాభావం కలిగిన వారు పదిమంది ఉంటే, యావత్ దేశం అభివృద్ధి సాధిస్తుందన్నారు. పీవీ మంత్రివర్గంలో అత్యున్నత శాఖ అవకాశం ఉన్నా సాంఘిక సంక్షేమ శాఖ ఎంచుకోవడం, రాజధానిలో ప్రభుత్వం ఇచ్చే విలువైన స్థలం, భవనం తిరస్కరించటమే కాకుండా, తనకున్న ఏడున్నర ఎకరాల్లో ఐదెకరాలు పేదలకు దానం చేయటం కృష్ణారావు ఔదార్య హృదయానికి నిదర్శనం అన్నారు. దివిసీమ ఉప్పెనలో కాళ్లలో ముళ్ళు దిగినా వెనుకడుగు వేయకుండా ప్రతి గ్రామం తిరిగి సేవ చేసి, ప్రపంచ దేశాల దాతలను ఆహ్వానించి అనతికాలంలోనే దివిసీమను పునర్నిర్మించటమే కాకుండా, బాధితులకు పక్కా గృహాలు నిర్మించి భవిష్యత్తులో వచ్చే విపత్తులను కూడా ఎదుర్కొనేలా శాశ్వత భరోసా కల్పించిన గొప్ప నాయకుడు అన్నారు. అంతటి గొప్ప తండ్రి ఋణం తీర్చుకునేందుకు శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అభినందనీయులు అన్నారు. మాతృ భాషా దినోత్సవ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ భాషను ప్రోత్సహించే యజ్ఞం ఇంటి నుంచే ప్రారంభించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో భారత భాగవతాలు ఉంచి తమ పిల్లలతో చదివించాలని, తెలుగు రచయితల గురించి పిల్లలకు వివరించి తెలుగు భాష పట్ల అనురక్తి పెంచాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మాతృభాష పరిరక్షణకు కృషి చేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ విపత్కర పరిస్థితిలో నిర్లక్ష్యం, బాధ్యత రాహిత్యంతో, బాధ్యత విడిచిపెడితే తర్వాత ఎంత కష్టపడినా భాషను కాపాడుకోవడం అసాధ్యం అన్నారు. వేదికపై ప్రదర్శించిన కళారూపాల ద్వారా విద్యార్థులు తెలుగు భాష ఔన్నత్యం, తెలుగు క్షేత్రాలు, తెలుగు ఆచార వ్యవహారాలు, కవిత్వ ఔన్నత్యం అద్భుతంగా ఆవిష్కరించారని ప్రశంసించారు. తెలుగు భాష పరిరక్షణ సంస్కృతి సాంప్రదాయాల సంరక్షణకు పెద్దపీట వస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ప్రశంసనీయులు అన్నారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ యూనెస్కో పిలుపుమేరకు ప్రపంచవ్యాప్తంగా మాతృభాషల పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రపంచీకరణ నేపథ్యంలో అనేక మాతృ భాషలు మృతభాషలవుతున్న పరిస్థితిలో తెలుగు భాష కూడా అనేక సవాళ్లు ఎదుర్కొంటోందన్నారు. ఆ సవాళ్ళను ధీటుగా ఎదుర్కొని తెలుగు జాతిని, భాషను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల ద్వారా ప్రపంచ దేశాల్లో ఉన్న తెలుగు వారందరినీ ఏకం చేసిన మహనీయుడు మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా వారి పేరిట తెలుగు వైభవ పురస్కారాన్ని.. తన ప్రవచనాల ద్వారా తెలుగు పతాకాన్ని ప్రపంచ దేశాల్లో ఎగురవేస్తున్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు ప్రదానం చేయటం సముచితంగా భావిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో నైతిక విలువలు మృగ్యం అవుతున్న పరిస్థితిలో విద్యార్థులలో నైతిక విలువలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చాగంటి కోటేశ్వరరావుకు ప్రభుత్వ సలహాదారుగా నియమించి, విద్యార్థులలో నైతిక విలువలు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భాష నశిస్తే జాతి నశిస్తుందన్న సత్యాన్ని ప్రజలకు వివరించేందుకు చాగంటి కోటేశ్వరరావు శతథా కృషి చేస్తున్నారని తెలిపారు.

**తెలుగు వైభవ పురస్కారం ప్రదానం**

ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ - సాయి సుప్రియ దంపతులు మండలి వెంకట కృష్ణారావు తెలుగు వైభవ పురస్కారం ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు భువన విజయం, జానపద నృత్యాలు, తెలుగు భాష ఔన్నత్యం చాటి చెప్పే పాటలతో నృత్యాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, అవధాని పాలపర్తి శ్యామలానంద, సాహితీవేత్త గుడిసేవ విష్ణుప్రసాద్, వేలాదిగా ప్రజలు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# సమాజాన్ని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలి

**- అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**- నూతన విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే**

**అవనిగడ్డ: ఫిబ్రవరి 22 లక్ష్యం న్యూస్**

విశ్రాంత ఉద్యోగులు సమాజాన్ని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. ఆదివారం అవనిగడ్డలో రెవెన్యూ హాలు ఎదురుగా నూతనంగా నిర్మించిన రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ భవనం లైబ్రరీ కం రీడింగ్ హాలును ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. 2016-17 ఎంపీ లాడ్స్ నిధుల ద్వారా అప్పటి ఎంపీ కొనకళ్ళ నారాయణరావు మంజూరు చేసిన రూ.5లక్షలు, సంఘ శాశ్వత అధ్యక్షులు కాశీభట్ల నాగేశ్వరరావు విరాళం రూ.4లక్షలు, సభ్యుల విరాళాలు మొత్తం రూ.26 లక్షలతో ఈ భవనం నిర్మించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల భవనం వారి అనుభవాల నుంచి వచ్చేఆలోచనల వేదికగా నిలవాలన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఏదో ఒక వ్యాపకం పెట్టుకుని ఈ భవనంలో మానసిక ఉల్లాసం పొందాలని సూచించారు. చర్చా గోష్టుల ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి విలువైన సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తమకు ఈ స్థలం మంజూరుకు కృషి చేయటమే కాక, నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ప్రారంభోత్సవానికి విచ్చేసి, తమ చిరకాల స్వప్నం సాకారం చేసిన ఎమ్మెల్యేను సంఘ పెద్దలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, సంఘ అధ్యక్షులు భూపతి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, ట్రెజరర్ బడే దానారావు, శాశ్వత అధ్యక్షులు కాశీభట్ల నాగేశ్వరరావు, ట్రెజరర్ బడే దానారావు, జిల్లా కే.రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆశీర్వాదం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# మోపిదేవి లో స్తంభించిన ట్రాఫిక్

## - రహదారి ఇరువైపులా ఆక్రమణలే కారణమంటున్న భక్తులు

**అవనిగడ్డ (మోపిదేవి) ఫిబ్రవరి 22 లక్ష్యం న్యూస్**

ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం కొలువైవున్న మోపిదేవిలో ట్రాఫిక్ సమస్య నానాటికి హెచు మీరుతోంది. ఆదివారం ప్రత్యేకత కావడంతో స్వామివారి దర్శనానికి అనేక ప్రాంతాల నుండి భక్తులు తరలివస్తుంటారు భక్తులు వచ్చిన వాహనాలు రహదారులపై నిలిపి వుండటం నిత్యం ఎంతో రద్దీగా ఉండే జాతీయ రహదారి మార్గం కావడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది.ప్రధాన రహదారి కి ఇరువైపులా ఆక్రమణలు పెరిగి రహదారి మరింత కుచించుకుపోవడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.ఆదివారం ఉదయం 10 గంటల నుండి వాహనాలు చల్లపల్లి.. అవనిగడ్డ వైపు వెళ్లే మార్గం... ప్రధాన కూడలి వద్ద ఎక్కడవి అక్కడే నిలిచి ట్రాఫిక్కు మరింత జటిలంగా మారింది. భక్తులు ప్రయాణికులు ట్రాఫిక్ లో చిక్కు పోవడంతో తీవ్ర అసహనానికి లోనయ్యారు ట్రాఫిక్ ను పరిష్కరించాల్సిన పోలీసు సిబ్బంది మోపిదేవిలోఅంతంతమాత్రంగా ఉండటం... దేవాలయంలో ప్రోటోకాల్ డ్యూటీ చేయాల్సి ఉండటం ట్రాఫిక్ సమస్య పరిష్కరించేవారు కరువయ్యారు. ఇప్పటికైనా మోపిదేవి ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాల్సిందిగా గా భక్తులు ప్రయాణికులు కోరుతున్నారు.

# క్యాన్సరును సకాలంలో గుర్తించి చికిత్స పొందాలి

## - నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్



చల్లపల్లి: క్యాన్సరును సకాలంలో గుర్తించి చికిత్స పొందాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం చల్లపల్లి మండలం వక్కలగడ్డలో పీఏసీఎస్ చైర్మన్ మల్లుపెద్ది దుర్గామహేష్ ఆధ్వర్యంలో బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వారిచే ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని వెంకట్రామ్ ప్రారంభించారు. ప్రత్యేక బస్సు ద్వారా హెచ్ఓడీ కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో వైద్యులు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ స్వర్ణకుమారి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ మన్విత, డాక్టర్ శరత్, నర్సింగ్ సిబ్బంది, టెక్నీషియన్లు మహిళలకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు, ఏఎంసీ డైరెక్టర్ సూదాని నందగోపాల్, నాయకులు తాతినేని సాయి, వాసిరెడ్డి రాకేష్, కోట పద్మ, బావిశెట్టి కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# యద్దనపూడి విఠల్ వేణుగోపాలరావు అలియాస్ బాబురావు (88), మృతి పట్ల సిపిఎం సంతాపం.



**మొవ్వ , ఫిబ్రవరి 22 లక్ష్యం న్యూస్**

మొవ్వ మండలం యద్దనపూడి గ్రామ నివాసితులు శ్రీ విఠల్ వేణుగోపాలరావు అలియాస్ బాబు గారు అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాదులో 21వ తేదీ రాత్రి మరణించడం పట్ల సిపిఎం మండల కమిటీ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటిస్తుంది. వేణుగోపాలల రావు గారు 35 సంవత్సరాల పాటు పెదసనగల్లు, పెదపూడి గ్రామాల కరణంగాను, దస్తావేజుల లేఖకుడు గాను పనిచేశారు. ఉద్యోగ బాధ్యతలు చేస్తూనే వ్యవసాయం కూడా చేసేవారు, పొలాన్ని కౌలుకిచ్చిన దాఖలాలు దాదాపుగా లేవు, ఆయన చరిత్ర అన్వేషకుడుగాను, విశ్లేషకుడు గాను ఉన్నారు. అనేక పుస్తకాలను రచించడం జరిగింది. ఉదాహరణకు కూచిపూడి చరిత్ర, దివిసీమ చరిత్ర, దేవరకోట ఎస్టేట్ చరిత్ర, గ్రామాల వారి చరిత్రలను తదితర పుస్తకాలుగా ముద్రించడం జరిగింది. ఆయన రచించిన పుస్తకాలకు అనేకమంది చదివేవారు, వారికి వచ్చిన సందేహాలకు ఈయన విశ్లేషణ ఇవ్వటం జరిగేది. అందుకుగాను వారికి లైఫ్ ఎచివ్మెంట్ అవార్డులు ఇవ్వడం జరిగింది. సాంస్కృత లిపిని చదవటములో నిష్ణార్ధులు. విజయవాడ, తిరుపతి ,హైదరాబాదులలో ఆయన రాసినటువంటి పుస్తకాలను చదివి వీరిని సగౌరవరంగా సత్కరించడం జరిగింది. రాష్ట్రంలో ఉన్నటువంటి గ్రంథాలయాలలో ఆయన రాసిన పుస్తకాలను పఠణం కోసం ఉంచటం జరిగింది. ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొన్నారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు, కోడలు ఉన్నారు. ఈయనకు వామపక్ష భావాలు ఉన్నాయి. చంద్ర రాజేశ్వరరావు, చల్లపల్లి నారాయణరావు, గుంటూరు బాపనయ్య, పుచ్చలపల్లి సుందరయ్య తదితర అగ్ర నాయకులతో పరిచయంతో పాటు వారి యొక్క రహస్య స్థావరాలకు భోజనము మరియు కొరియర్ తీసుకుని వెళ్లేవారు, వామపక్ష పార్టీలకు నిధులను అందించేవారు.

# వైభవంగా కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రతిష్ట

## - ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే



అవనిగడ్డ గుర్రపు చెరువు వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. గర్భాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, ఆలయం ఎదుట ధ్వజస్తంభ ప్రతిష్టలను దంపతులచే వేలాదిమంది భక్తుల జై వాసవి నినాదాల మధ్య వేద పండితులు అత్యంత వైభవంగా జరిపించారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆత్మీయ అతిధులుగా నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు విచ్చేసి అమ్మవారి ప్రతిష్టా మహోత్సవంలో భాగస్వాములు అయ్యారు. ఆలయ కమిటీ పెద్దలు ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), కమిటీ పెద్దలు ఘనంగా సత్కరించారు. అవనిగడ్డ ఎస్ఐ శ్రీనివాస్ తమ సిబ్బందితో బందోబస్త్ నిర్వహించారు.

## అంధత్వం నుంచీ గ్రూప్ - 2 విజేతగా

# నాగరాజు ఎదిగిన తీరు యువతకు స్ఫూర్తిదాయకం

**- గ్రూప్-2 విజేత నాగరాజును సన్మానించిన ఐవీఎం డైరెక్టర్ వేములపల్లి సురేష్-రోజా దంపతులులి**

**- రూ.25వేల నగదు సాయం, దుస్తులు అందించి అభినందనలు**


చల్లపల్లి : ఫిబ్రవరి 22 లక్ష్యం న్యూస్

రోడ్డు ప్రమాదం కారణంగా కంటిచూపును కోల్పోయినా ఆత్మవిశ్వాసంతో గ్రూప్ - 2 విజేతగా సాగిన నందం నాగరాజు పయనం యువతకు స్ఫూర్తిదాయకమని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డా. వేములపల్లి సురేష్ - రోజా దంపతులు అన్నారు. ఆదివారం ఐవీఎంహోమ్ లో నాగరాజును సన్మానించి రూ.25వేల ప్రోత్సాహక బహుమతిని అందించారు. నాగరాజుకు దుస్తులు, దుప్పట్లు, తల్లి వెం కటేశ్వరమ్మకు, కుటుంబ సభ్యులకు నూతన దుస్తులను అందచేశారు. ఈ సందర్భంగా నాగరాజు కుటుంబ పరిస్థితులు, కంటి చూపును ఎలా కోల్పోయారు తదితర వివరాలు తెలుసుకున్నారు. రెండు కళ్ల చూపును కోల్పోయినా ఐదేళ్లు ఇంటిపట్టునే ఉన్నా ఇక జీవితం ముగిసిందనే బాధతో ఇంటికే పరిమితం కాకుండా పట్టుదలతో సాధించాలనే తపనతో పదవ తరగతి నుంచి ఉన్నత చదువులు చదివి గ్రూప్-2 పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగం సాధించటం ఎంతో గర్వకారణం, ఆదర్శమని ప్రశంసించారు. అన్ని అవకాశాలు ఉన్నా చదువుకోని ఎందరినో చూస్తున్నామనీ, కంటిచూపు లేకున్నా లక్ష్యాన్ని



నిర్దేశించుకుని ఉన్నత చదువులతో సాధించిన నాగరాజు జీవితం యువతకు ఆదర్శం కావాలన్నారు. ఇక్కడితో ఆగకుండా గెజిటెడ్ ఆఫీసర్ కావాలన్న కలను సాకారం చేసుకోవాలనీ, ఆ ప్రయత్నానికి తాము సైతం సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తనను ఎంతగానో ప్రోత్సహించి సహకారం అందించిన ఐవీఎం సురేష్ - రోజా దంపతులకు నాగరాజు, తల్లి వెంకటేశ్వరమ్మలు కృతజ్ఞతలు తెలిపారు.

# పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



**చెరుకుపల్లి ఫిబ్రవరి 22 (లక్ష్యం న్యూస్)**

విద్యా అనేదీ ఏ విద్యార్థి కి దూరం కాకూడదు అని ఆనాడు రాజన్ననిన్న జగన్ అన్నఈరోజు పీటా మోహన్ అన్నఏది ఏమైనా రాజన్న ఆశయాలను ముందుకు నడిపించాలని బలమైన నినాదం తో నిన్న జగనన్న కృషిఈరోజు అదే జగనన్న స్ఫూర్తి తో తన వంతుగా చెరుకుపల్లి NRI కలశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్దినికి పీట పోతురాజు మెమోరియల్ ట్రస్ట్ తరుపున 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది, పిటా మోహన్ కృష్ణ తరుపున కామినేని కోటేశ్వరరావు యార్లగడ్డ మదన్మోహన్, లక్క బాపనయ్య, కాటూరి శారద, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, నవీన్, నాగరాజు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఇటువంటి సహాయాలు మరిన్నో చేయాలని మీరు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడుని ప్రార్థిస్తునాం.

## సిపాయిల తిరుగుబాటుకు ముందే ఆంగ్లేయుల పాలనను ఎదిరించి పోరాడిన

## తొలి తెలుగు స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం ఫిబ్రవరి 22 లక్ష్యం న్యూస్

ఆదివారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సిపాయిల తిరుగుబాటు 1857 సంవత్సరంలో జరిగిన విషయం అందరికీ తెలిసిందేనని, ఆ పోరాటానికి 10 ఏళ్ల ముందే ఆంగ్లేయులు విధించిన అన్యాయమైన శిస్తులను భూవివాదాలకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 1847 సంవత్సరంలోనే తిరుగుబాటు చేసి చివరకు వీరమరణం పొందారన్నారు. ఆంగ్లేయుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి తెలుగువారి పౌరుషాన్ని చాటి చెప్పిన అపరవీరుడని కలెక్టర్ ప్రశంసించారు.ఆయన వీరోచిత పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని స్మరించుకోవడం మనందరి కర్తవ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యుఓ ధూర్జటి ఫణి, కలెక్టరేట్ డిప్యూటీ కలెక్టర్ నారాయణ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు



# మచిలీపట్నంలో

## టిడిపి కార్యాలయానికి శంకుస్థాపన



**మచిలీపట్నం ఫిబ్రవరి 22 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు

## తప్పులు కప్పిపుచ్చుకినేందుకే వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. బొబ్బా గోవర్ధన్..



**అవనిగడ్డ ఫిబ్రవరి 22 లక్ష్యం న్యూస్**

వైసీపీ పాలనలో జరిగిన తప్పులు నేరాలు కప్పిపుచ్చినేందుకే ఆ పార్టీ నేతలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని సీనియర్ తెలుగుదేశం నేత బొబ్బా గోవర్ధన్ అన్నారు. ఆదివారం అవనిగడ్డలో జరిగిన విలేకరుల సమావేశంలో గోవర్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ల నేతృత్వంలో రాష్ట్రం సంక్షేమ కార్యక్రమాల అమలులో అగ్రగామిగా నిలిచిందని, నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రానికి ఐటీ రంగంలో భారీ పెట్టుబడులు వస్తున్నాయని వీటిని చూసి ఓర్వలేక వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని అన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ రాక సందర్భంగా ఆ పార్టీ నేతలు చేసిన చిల్లర విమర్శలు చూస్తుంటే వారికి అసలు రాష్ట్ర అభివృద్ధిపై కనీస ధ్యాస లేదన్నది స్పష్టమవుతోందన్నారు. లడ్డూ ప్రసాదం విషయంలో వైసీపీ చేసిన నీచత్వాన్ని దేశం మొత్తం ఈసడించుకుంటుంటే దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుందని, హెరిటేజ్ పై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజల్లో పాజిటివిటీ పెరుగుతూ ఉండటంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఆ పార్టీ కులాల కుంపట్లు రాజేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని అందులో భాగంగానే అంబటి రాంబాబు, జోగి రమేష్ వంటి నేతలు ప్రతీ నిత్యం ప్రజలను కులాల వారీగా విభజించి అశాంతి రాజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని గోవర్ధన్ ఆరోపించారు. వైసీపీ ఎన్ని కుతంత్రాలు చేసినా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంపైనే పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారని, యువ నేత నారా లోకేష్ రాష్ట్రాన్ని ఐటీ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.. రాబోయే ఒకటి రెండు సంవత్సరాల్లో ఆ ఫలాలు రాష్ట్ర యువత నేరుగా పొందుతారని గోవర్ధన్ ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైసీపీ బుద్ధి మార్చుకుని రాష్ట్రంలో అలజడులు సృష్టించే ప్రయత్నాలు కట్టిపెట్టి అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు..

## అశ్వారావుపాలెంతో కృష్ణారావుకు ఉన్న అనుబంధం విడదీయలేనిది



**-నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్**

**- మండలి వెంకట కృష్ణారావు నూతన విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన**

అవనిగడ్డ:

అశ్వారావుపాలెంతో కృష్ణారావుకు ఉన్న అనుబంధం విడదీయలేనిదని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెం గ్రామంలో పంచాయతీ కార్యాలయం సమీపంలో వాటర్ ప్లాంట్ వద్ద ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు నూతన విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. విద్యానికేతన్ విద్యాసంస్థల కరస్పాండెంట్, గ్రామ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ కృష్ణారావు తన పెదనాన్న మండలి సత్యనారాయణ ఈ గ్రామంలో ఉండటంతో బాల్యంలో ఎక్కువగా ఈ గ్రామానికి వచ్చే వారని తెలిపారు. అశ్వారావుపాలెంతో కృష్ణారావుకు ఉన్న అనుబంధానికి గుర్తుగా వారి విగ్రహాన్ని సర్పంచ్ లంకమ్మ ప్రసాద్ ఏర్పాటు చేయనుండటం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, ఎంపీటీసీ కటికల వసంత్, రేపల్లె వెంకట కృష్ణారావు, టీసీ ఉపాధ్యక్షులు రేపల్లె అంకమ్మారావు, విశ్వనాధుని మురళీ మోహన్, కొండవీటి పాండురంగారావు, వార్డ్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దేవుని వాక్యంతో ప్రజలకు రక్షణ.

- మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి
- కూటమిప్రభుత్వం అన్నిమతాలను, వర్గాలను గౌరవిస్తోంది.
- చిలకలూరిపేటలోని మహాకూటముల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట,ఫిబ్రవరి - 22 (లక్ష్యం న్యూస్)**

దేవుని వాక్యంతో ప్రజల కష్టాలు తొలగించి, వారికి రక్షణ కల్పించేందుకు, దేవుని ఆత్మతో ప్రజలను పరిశుద్ధులను చేసేందుకు మహా కూటములు ఏర్పాటు చేయడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేట మండలం రాజాపేట గ్రామంలో తండ్రి సన్నిధి మినిస్ట్రీస్ వారి నేత్రత్వంలో దైవజనులు బ్రదర్ షాలెం రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న మహా కూటములకు ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటిని షాలెం రాజు ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్తిపాటి క్రైస్తవ సమాజాన్ని ఉద్దేశించి తన సందేశం వినిపించారు.రాజకీయాలకు అతీతంగా దైవ కార్యక్రమాలు నిర్వహించే వారిలో షాలెం రాజు ఒకరని, వారి ప్రతి ప్రార్ధనా పేదల సంతోషం, ఆరోగ్యం కోసమే ఉంటుందని, వారి నేత్రత్వంలో జరుగుతున్న మహాకూటములు ప్రజల జీవితాల్లో తప్పకుండా మార్పు తీసుకొస్తాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కాకాని, గుంటూరులో జరిగే మహాకూటములు, సభలను మించి చిలకలూరిపేటలో షాలెం రాజు మహా కూటములను ఏర్పాటు చేయడం నిజంగా క్రైస్తవులకు గర్వకారణమన్నారు. కూటమిప్రభుత్వం సర్వమతాలను గౌరవిస్తుందని, అన్నివర్గాల ప్రజల మనోభావాలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని ప్రత్తిపాటి చెప్పారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, టీడీపీ నాయకులు ఇనగంటి జగదీష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు గంజి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధి. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ లేదు.

## మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి

పట్టణాభివృద్ధి ప్రధాన సమస్యలపై మున్సిపల్ అధికారులతో ప్రత్తిపాటి సమీక్ష.
మున్సిపాలిటీ పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్ని త్వరితగతిన పూర్తి చేయండి : ప్రత్తిపాటి.



చిలకలూరిపేట,ఫిబ్రవరి - 22 (లక్ష్యం న్యూస్)

పట్టణంలోని పలు అభివృద్ధి పనులతో పాటు ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శనివారం మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, కూటమి నాయకులతో కలిసి మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో జరిగిన సమీక్ష సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని విభాగాల ప్రధాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.పట్టణ వ్యాప్తంగా ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చూడాలని, వేసవి ప్రారంభమయ్యే నాటికి ప్రజలు ఎదుర్కొనే నీటి సమస్యకు అధికారులు ముగింపు పలకాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. అదే విధంగా టిడ్కో గృహాల్లో ఒక్కటి కూడా ఖాళీగా ఉండటానికి వీల్లేదని, ఇళ్ల లబ్ధిదారులు ఎక్కువ అద్దెలు వసూలు చేయకుండా, సరైన వ్యక్తులను గుర్తించి, వారికి మాత్రమే అద్దెకు ఇచ్చేలా అధికారులు చూడాలన్నారు. మార్చినాటికి టిడ్కో గృహ సముదాయంలోని అన్ని పనులు పూర్తికావాలని, పూర్తి ఆక్యుపెన్సీతో ఇళ్లన్నీ కళకళలాడాలని, ఉగాది నాటికి టిడ్కో ఇళ్ల ప్రాంగణంలో సమస్య అనేది లేకుండా చూడాలని ప్రత్తిపాటి ఆదేశించారు. పట్టణంలోని అన్ని వీధుల్లో పారిశుధ్య సిబ్బంది చెత్త తొలగించాలని, ఎక్కడా ప్రజల నుంచి ఫిర్యాదులు రావడానికి వీల్లేదన్నారు. సీసీరోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణాన్ని మున్సిపల్ యంత్రాంగం ప్రాధాన్యతాక్రమంలో పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక సమస్యలున్నప్పటికీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తోందని, ఉన్నతంతలో నిధులు సర్దుబాటు చేస్తోందన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పట్టణాభివృద్ధిలో రాజీ లేకుండా వ్యవహరిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ అంశాన్ని మున్సిపల్ సిబ్బంది గమనిస్తూ, ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల తీవ్రతను బట్టి వాటిని త్వరగా పరష్కరించాలని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఖాళీ స్థలాలపై ప్రభుత్వం విధించే పన్నును సగానికి తగ్గిస్తూ తాజాగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పట్టణంలోని ఖాళీ స్థలాల యజమానులతో మాట్లాడి, వారినుంచి క్రమం తప్పకుండా పన్నులు రాబట్టాలని, అలానే ఖాళీ స్థలాల్లో వర్షపునీరు చేరకుండా, వ్యర్థాలు వేయకుండా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.సమీక్ష సమావేశంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, జాలాది సుబ్బారావు, నసీమా, మున్సిపల్ డిఈ అబ్దుల్ రహీమ్, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాపాల పాలన ఫలితమే ప్రజల్ని పట్టి పీడిస్తున్న రెవెన్యూ, ఇతర భూ సమస్యలు.

- మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి
- ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి.



చిలకలూరిపేట, ఫిబ్రవరి - 22 (లక్ష్యం న్యూస్)

పట్టణంలోని స్థానిక కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు ప్రత్తిపాటి స్వయంగా స్వీకరించారు. జగన్ పాపాల పాలన ఫలితమే ప్రజల్ని పట్టి పీడిస్తున్న రెవెన్యూ, ఇతర భూ సమస్యలని, వాటి పరిష్కారంపై ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టి పెట్టారు అని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్) లో భూ వివాదాలకు సంబంధించి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గంలో అక్రమ లేఅవుట్లకు ఆస్కారం లేకుండా రాజమార్గంలో అన్ని అనుమతులుండటమే అందరికీ మంచిదనీ అన్నారు. మాజీ అవినీతిమంత్రి, ఆమె అనుచరులు, కుటుంబసభ్యులు కాలువలు, చెరువులు, డొంకలు, జాతీయ రహదారి భూముల్ని కూడా ప్రజలకు అంటగట్టి పరారయ్యారన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

# సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ప్రగతికి సోపానమా? ప్రభుత్వాల నిర్లక్ష్యమా?

**మచిలీపట్నం ఫిబ్రవరి 22 లక్ష్యం న్యూస్**

ఒక రాష్ట్రం ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలంటే వ్యవసాయం కీలకం. ఆ వ్యవసాయానికి ప్రాణాధారం సాగునీటి ప్రాజెక్టులు. ఆంధ్రప్రదేశ్ వంటి వ్యవసాయ ఆధారిత రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కావడమంటే లక్షలాది ఎకరాలకు జలకళ రావడమే కాకుండా, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి బాటలు వేయడమే. అయితే, గత రెండు దశాబ్దాలుగా ప్రాజెక్టుల నిర్మాణం పట్ల ప్రభుత్వాలు చూపుతున్న వైఖరి, బడ్జెట్ కేటాయింపుల్లోని అస్తవ్యస్తత రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. 2019 నుంచి 2024 వరకు ఆ ఐదు సంవత్సరాలలో ప్రాజెక్టుల నిర్మాణానికి సుమారు రూ.62 వేల కోట్లు కేటాయిస్తే అందులో సగం కూడా ఖర్చు చేయని దుస్థితి.బడ్జెట్ కేటాయింపులు - వాస్తవ పరిస్థితి ఏమిటంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టింది. మొదటి ఏడాదిలో రూ.13846 కేటాయించినప్పటికీ రూ.9 వేల కోట్లే ఖర్చు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.రెండో ఏడాదికేటాయించిన రూ.12903 కోట్లల్లో రూ.11 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు అధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జరిగిన పనుల విషయానికి వస్తే సింహం భాగం పోలవరం పనులకు, ఇతర ప్రాంతాల్లో పెండింగ్ పనులు బిల్లులకు ,మొత్తం జీతభత్యాలకు సరిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. 2026-27 వార్షిక బడ్జెట్‌లో జలవనరుల శాఖకు రూ.14276 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం చెబుతోంది. ఇది గత ఏడాది కంటే కొంత అధికమని ప్రభుత్వం వాదిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయి అవసరాలకు ఇది ఏమాత్రం సరిపోదని గణాంకాలు చెబుతున్నాయి. 2026 27 ఏడాదికి కేటాయించిన రూ.14276 కోట్లలో సింహభాగం పోలవరానికి ఖర్చు పెడతారు. మిగిలిన రాయలసీమలోని 12 పెండింగ్ ప్రాజెక్టుల కోసం రూ.6వేల కోట్లులోపు వెచ్చించాలని ఆలోచన ఉంది.మిగిలేది రూ.2276 కోట్లుమాత్రమే. రాష్ట్రంలో మిగతా ప్రాజెక్టులకు ఈ నిధులు ఖర్చు చేయాలి. ఇది ఏం మాత్రం చాలదు.అంతే కాదుకేటాయింపులన్నీ ఖర్చు చేస్తారని గ్యారెంటీ లేదు.రాష్ట్రంలోని ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నవి మరియు శంకుస్థాపన చేసిన వాటితో కలుపు కుంటే 82 ప్రాజెక్టులను పూర్తి చేయాలంటే సుమారు రూ.1,64,815 కోట్లు అవసరమని నిపుణుల అంచనా.కేవలం ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టుల కోసమే ఇటీవల జలవనరుల శాఖ రూ.48,488 కోట్లు కోరగా, ప్రభుత్వం అందులో సగానికి పైగా నిధులను కుదించి 22 ప్రాజెక్టుల నిర్మాణాల కోసం రూ.14276 కోట్లతో సరిపెట్టింది.అంటే సుమారు 29.4% నిధులను మాత్రమే ఆర్థిక శాఖ కేటాయించింది. ఇరిగేషన్ శాఖ కోరిన మొత్తంలో మూడో వంతు కంటే తక్కువ( 29%) విదిలించింది. కోరిన బడ్జెట్ కంటే సుమారు 70.56% తక్కువ నిధులు ప్రతిపాదన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జలవరుల అభివృద్ధి పట్ల చిత్త శుద్ధి ఏ పాటితో దీన్ని బట్టి అర్థమవుతుంది.పైగా ఇందులో పోలవరానికే రూ.6వేల కోట్లు పోగా, మిగిలిన అన్ని ప్రాజెక్టులకు కలిపి నిధులు అరకొరగానే ఉన్నాయి.ప్రాధాన్యత ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తుంది.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పోలవరం, వెలుగొండ,చింతలపూడి, వంశధార వంటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కానీ, బడ్జెట్ కేటాయింపులు చూస్తే ఆ హామీలు నెరవేరుతాయా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మాటల్లో నీటిపారుదల రంగం గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటుంది. ఆచరణలోను, నిధులు కేటాయింపులలోను, ఖర్చులోను రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం శ్రద్ధ లేదు.చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తికి రూ.9 వేల కోట్లు అసరం.ఇప్పటికే రూ.4200కోట్లు ఖర్చు చేశారు.ప్రస్తుతం పనులు ప్రారంభించాలంటే తక్షణం రూ.2,043 కోట్లు అవసరం కాగా, 2024-25 బడ్జెట్‌లో రూ.150 కోట్లు చూపి చివరకు రూ.3 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.2025-26 బడ్జెట్‌లో కేవలం రూ.30 కోట్లు కేటాయించి 2026 జూన్ నాటికి నీళ్లు ఇస్తామన్నారు.అతిగతి లేదు. 2026- 2027 బడ్జెట్లో రూ.435 కోట్లు కేటాయించి ఆదే పాట పాడటం హాస్యాస్పదంగా ఉంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉంది. పర్యావరణ శాఖకు రూ.70 కోట్ల పైగా జరిమానా చెల్లించాలి. అది కూడా క్లియర్ కాలేదు. అన్ని సమస్యలు పరిష్కారమయ్యాని ప్రభుత్వం చెబుతున్న పూర్తిగా క్లియరెన్స్ రాలేదని తెలుస్తోంది. భూ సేకరణ విషయంలో రైతులు గందరగోళంలో ఉన్నారు. అన్ని రకాల అనుమతులు లేకుండానే పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు గురించి ప్రజలను మభ్య పెట్టడం ఇంతకన్నా దుర్మార్గం మరోకటి లేదు.వెలుగొండ ప్రాజెక్టు మొదటి,రెండు దశలు పూర్తి కావాలంటే రూ.5వేల కోట్లు పైగా అవసరమని ఇంజినీర్లు చెబుతుంటే రాబోయే ఆర్థిక సంవత్సరానికి కేవలం రూ.492 నిధులతో 2026 జూన్ నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని చెప్పటం చాలా విడ్డూరంగా ఉంది.గోదావరి-పెన్నా అనుసంధానానకి తొలి దశ పూర్తికి రూ.5,372 కోట్లు అవసరం కాగా ఇప్పుడు దాని పరిస్థితి ఏమిటో అర్థం కావటం లేదు.రాయలసీమ,ఉత్తరాంధ్రల పట్ల వివక్ష ఎక్కువగా కనుబడుతుంది.రాయలసీమ ప్రాజెక్టులన్ని పూర్తి కావాలంటే తక్షణం రూ.10వేల కోట్లు అవసరం.ఈ విషయంలో ప్రభుత్వం కొత్త పల్లవి అందుకుంటోంది. హంద్రీ-నీవా కాలువల సామర్థ్యాన్ని పెంచే పనులను కుదించడం, డిస్ట్రిబ్యూటరీలకు నిధులు ఇవ్వకపోవడం వల్ల సాగునీరు అందడం అసాధ్యంగా కనిపిస్తోంది. కానీ 42 టీ యం సీల నీటిని హంద్రీ-నీవా ద్వారా పారించామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు. అటు ఉత్తరాంధ్రలో వంశధార-నాగవల్లి సహా 13 ప్రాజెక్టుల ఆధునీకరణకు రూ.5 వేల కోట్లు అవసరమున్నా, అక్కడ కూడా అరకొర నిధులే కేటాయించబడ్డాయి.నిర్వహణ లోపాల వలన అనేక ప్రాజెక్టులు ప్రమాదంలో ఉన్నాయి.కేవలం కొత్త ప్రాజెక్టుల నిర్మాణమే కాదు, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ కూడా అత్యంత దారుణంగా ఉంది.గతంలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడం, గుండ్లకమ్మ,,తుంగభద్ర, పులిచింతల వంటి



ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం.రాష్ట్రంలో ఉన్న 1000కి పైగా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లలో కేవలం 420 మాత్రమే పనిచేస్తున్నాయి. చాలా లిఫ్టులలో మోటార్లు పని చేయడం లేదు.వాటిని రిపేర్లు చేయాలి.కొన్నిటిని మార్చాలి.రాష్ట్రంలో ఉన్న 40 వేల చెరువుల్లో సగం చెరువులు మరమ్మతులకు నోచుకోక పూడికతో నిండిపోయాయి.గుర్రపుడెక్క,తూడుకాడ,పిచ్చి చెట్లుతో అడివిని తలపిస్తున్నాయి. వీటి నిర్వహణకు రూ.2 వేల కోట్లు అవసరం అవుతాయి కానీ వందల కోట్ల కేటాయించి చేతు దులుపుంటుంది. పైగా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పి పి పి మోడల్ లో నడపడానికి ప్రయత్నాలు చేయటం వ్యవసాయం పూర్తిగా ప్రైవేటు వారి చేతిలో పెట్టినట్లు అవుతుంది. గతంలో నీటి మీటర్లు పెట్టినప్పుడు రైతాంగం ఆందోళన చేయడంతో చంద్రబాబు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. మరల అటువంటి విధానాలు తీసుకురావడానికి సిద్ధపడుతుందంటే ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? పి పి పి మోడల్లో నిర్వహణ జరిగితే ప్రైవేటు వారి దందాలకు అంతులేకుండా పోతుంది. రైతులు తీవ్ర ఇక్కట్లు పడతారు. ఇప్పటికే వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉంది. లిఫ్ట్ నిర్వహణ భారం రైతాంగం మీద పడితే తలకు మించిన భారం అవుతుంది.ఉట్టికి ఎక్కలేనమ్మ స్వర్గానికి నిచ్చెన వేసినట్లు“ దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయకుండా, కొత్త పథకాలతో ప్రజలను మభ్యపెట్టడం సరికాదు. గత ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపుతూనే, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే దారిలో పయనించడం రాష్ట్ర ప్రగతికి గొడ్డలిపెట్టు. ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ విమర్శలు పక్కన పెట్టి, చిత్తశుద్ధితో నిధులు కేటాయించి, యుద్ధ ప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి. అప్పుడే వ్యవసాయం పండగ అవుతుంది, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందివీర్ల కృష్ణ యాదవ్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచి రాష్ట్ర బీసీ సంఘం నాయకులు

# మైనారిటీల సంక్షేమంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుంది.

- మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి

ముస్లింల కమ్యూనిటీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి.

చిలకలూరిపేట, ఫిబ్రవరి - 22 (లక్ష్యం న్యూస్)

ముస్లిం మైనారిటీల సంక్షేమంలో కూటమిప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని, రాష్ట్రానికి ఆర్థిక సమస్యలున్నా వారికి ఉపయోగపడుతుందనే సదుద్దేశంతో రూ.30 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ప్రారంభించినట్టు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు.ఆదివారం ఆయన స్థానిక మద్దినగర్ లో ముస్లిం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి తాను చేసిన మంచి తప్ప, గత పాలకులు ఏమీ చేయలేదన్నారు. మైనారిటీలు వాస్తవాలు ఆలోచించి, తమకోసం పనిచేసే మంచి ప్రభుత్వాన్ని ఆదరించాలని ప్రత్తిపాటి సూచించారు. మైనారిటీల సద్వినియోగం కోసమే రూ.30 లక్షలతో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, భవిష్యత్ లో ఈ భవనాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు సయ్యద్ వహబ్, బేరింగ్ మౌలాలి, ముల్లా కరీముల్లా, తుపాకుల అప్పారావు, బ్రహ్మం, బాజీ, బారి, వేటపాలెం సుభాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# అవకాశాలను అందిపుచ్చుకోవాలి: కర్నాటక హైకోర్టు జడ్జి మన్మధరావు

## ఘనంగా శ్రీ సత్యసాయి విద్యావిహార్ 20వ వార్షికోత్సవం

మాచర్ల లక్ష్యం ప్రతినిధి :

విద్యార్థులు లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కర్నాటక హైకోర్టు జడ్జి కుంభజడల మన్మధరావు సూచించారు. పట్టణంలోని శ్రీ సత్యసాయి విద్యావిహార్ 20వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఆయన ప్రసంగించారు. వెనకబడిన పల్నాడు ప్రాంతంలో విద్యాభివృద్ధికి శ్రీ సత్యసాయి సేవా సమితి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాలలో ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ఆశయాలను గౌరవించాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల అభిరుచులను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. మాతృభాష తెలుగు పట్ల మమకారం పెంచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ కొంపల్లి సుందర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం విద్యాసేవ చేయడం గొప్ప విషయం అని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. గత 20 సంవత్సరాలుగా ఉచితంగా ఇంగ్లీష్ మీడియం విద్య అందించడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో ప్రచురించిన 'వింశతి జ్యోతి- లైట్ ఆఫ్ 20 ఇయర్స్' స్మారక




పాఠశాల విద్యార్థులతో ముఖ్య అతిథులు.

గ్రంథాన్ని అతిథులు ఆవిష్కరించారు. పాఠశాల ప్రగతిని వివరించే ఫోటో ప్రదర్శనను తిలకించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు షీల్డులు, నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచందర్, మాచర్ల ప్రధాన సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్, తహసిల్దార్ కిరణ్ కుమార్, సీఐ వెంకటరమణ, ఎసఐలు వెంకట్రావు, రమేష్, పాఠశాల ప్రతినిధులు అక్కినేని అనిల్, జక్కా శ్రీనివాసరావు, వై. రామాదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్యాలు ఉపాధ్యాయ భావాలతో బిజెపి జిల్లా ప్రశిక్షణ మహా అభియాన్ వర్క్ షాప్ సమావేశం - బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.మట్టా ప్రసాద్

గుంటూరు సిటీ –ఫిబ్రవరి :22(లక్ష్యం న్యూస్ )
పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్ర శిక్షణ మహా అభియాన్ జిల్లా కార్యాశాల కార్యక్రమం స్థానిక లాల్ పురం రోడ్ లోని జిల్లా కార్యాలయం వాజ్ పేయ్ భవన్ లో జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు సభాధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ పాల్గొన్నారు.ముందుగా భరతమాత, శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్, ఉపాధ్యాయ చిత్రపటాల కి పూలమాలలు వేసి కార్యక్రమం మొదలుపెట్టడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రశిక్షణ కన్వీనర్ భీమినేని చంద్రశేఖర్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా మండలాల్లో ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమాన్ని ఏ విధంగా చేయాలి అనే విషయాలని వివరించడం జరిగింది. మండల ప్రశిక్షణ సమావేశాలు మార్చి 7 నుంచి ఏప్రిల్ 14 వరకు అన్ని మండలాల్లో ఈ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం పూర్తి చేయాలనీ కార్యకర్తలకు సూచించారు .రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ సంఘటన పర్వ్ పూర్తయిన తర్వాత ప్రతిసారి లాగే ఇప్పుడు కూడా ప్రశిక్షణ అభియాన్ పూర్తి చేస్తామని కానీ ఇప్పుడు మండల స్థాయిలో చేసుకోవటం చాలా ముఖ్య విషయం అని ఈ మండలాల్లో జరిగే ప్ర శిక్షణ కార్యక్రమాల్లో బిజెపి కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని పార్టీ సంస్థాగతంగా సిద్ధాంతాన్ని తెలుసుకోవాలని ఎప్పటికప్పుడు వస్తున్న కొత్త విషయాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. అలాగే వాటితో పాటు పార్టీ యొక్క సిద్ధాంతాన్ని ప్రజలకు చేరువయ్యే విధంగా కొత్త నడవడితో టెక్నాలజీ ద్వారా ప్రజలకు చేరువయ్యే విధంగా పనిచేయాలని వారు కార్యకర్తలకు సూచించారు.ఈ ప్రశిక్షణ అభియాన్ జిల్లా వర్క్ షాప్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్మాట్లాడుతూ ఈ ప్రశిక్షణ కార్యక్రమంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని భారతీయ జనతా పార్టీ మంచినీళ్లు పారే ఒక కాలువ లాంటిదని ఆ కాలవలో పాత నీటితోపాటు, కొత్తనీరు కూడా చేరుతుందని రాగితో పాత కొత్త కలయికలతో పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు.ఈ రోజున ప్రతి ఒక్కరూకొన్నివిషయాలపై సమగ్రంగా తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు భారతీయ జనతా పార్టీ సంస్థాగతంలో భాగంగా పంచ్ పరివర్తన ద్వారా మనము కూడా అనేక విషయాలు తెలుసుకోవాలని అన్నారు.పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత, స్వదేశీ భావజాలం , కుటుంబం ప్రభోదనలు, పౌర విధులు పాటించడం ఈ ఐదు సూత్రాలు చాలా ముఖ్యమని అన్నారు ఎందుకంటే ఈ రోజున పర్యావరణం లో చాలా మార్పులు వచ్చి ప్రజలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని రానున్న రోజుల్లో పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ఏ ఒకరిదో కాకుండా మనమందరం బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దాన్ని పరిరక్షణ ఇచ్చే విధంగా చేయాలని, అలాగే మనమందరం ఈ రోజున ఏ ఒక్క వస్తువు కొనాలన్నా గాని ప్లాస్టిక్ సంచి మీద ఆధారపడుతున్నామని అటువంటి ప్లాస్టిక్ ని మనం అందరం నిషేదించాలని ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను అలవాటు చేసుకోవాలని అన్నారు. కుటుంబంలో ఈ రోజున వస్తున్న అనేక మార్పులు ఈ సమాజానికి చాలా ఇబ్బందిగా ఉంటుందని అందుకని ప్రతి ఒక్క తల్లిదండ్రులు






కుటుంబంలో పిల్లలతో స్నేహంగా ఉంటూ వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఓల్డ్ ఏజ్ హోమ్ కి పంపించకుండా మన సంరక్షణలో బాధ్యతగా ఉంచుకోవాలని తల్లిదండ్రులను దైవంగా పూజించాలని ఇటువంటి చిన్న చిన్న విషయాలను మన పిల్లలకి నేర్పించాలని అన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు అయితేకోరుకుంటున్నారు గాని బాధ్యతలు మాత్రం ఎవరు తీసుకోవడం లేదని హక్కులు ఏ విధంగా అయితే కోరుకుంటారో బాధ్యతలు కూడా తీసుకునే విధంగా ముందు మనమందరం నేర్చుకోవాలని అన్నారు.సమాజంలో కుల, మత భేదాలు లేకుండా అందరం ఒకటే భావనతో కలిసి మెలిసి ఉండాలని మన ఇంట్లో పనిచేసే సిబ్బందిని కూడా మన కుటుంబ సభ్యులు లాగా భావించి వారి సుఖదుఖాల్లో పాలుపంచుకోవాలి. వారి పిల్లల చదువుకు, సంక్షేమానికి మనం తోడ్పాటు ఇవ్వాలని అలాగే అట్టడుగు వర్గాలకు చెందిన మహనీయుల జయంతి వేడుకల్లో పాల్గొని వారి యొక్క గొప్పతనాన్ని నీతిని మనం తెలుసుకొని మన భావితరాలకు తెలియజేసే విధంగా ఉండాలని అన్నారు.మన భారతదేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలి అంటే ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులను వాడాలని ఈ దేశంలో తయారయ్యే స్వదేశీ వస్తువులకు డిమాండ్ పెరిగితే దానివల్ల ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ఈ స్వదేశీ వస్తువులు తయారు చేసే ఉత్పత్తిదారులతో నిరంతరం సంబంధాలను కొనసాగిస్తూ వారికి కృషి వారి ఈ సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించటం వల్ల వారు మరింత ప్రోత్సాహంతో పని చేస్తారని, ఈ స్వదేశీ వస్తువుల వల్ల ఈ దేశానికి ఆదాయం పెరిగి మన దేశ వ్యవస్థను మరింత పటిష్టంగా బలపరుచుకునే అవకాశం ఉంటుందని తద్వారా ఈ దేశాన్ని ప్రపంచ దేశాల కంటే దీటుగా మనము ముందుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ర శివన్నారాయణ, సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, టుబోకో బోర్డు చైర్మన్ ఎష్ట్ర. యశ్వంత్, అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, జిల్లా ప్ర శిక్షణ కో-కన్వీనర్స్ చరక కుమార్ గౌడ్,చాగంటి హరి పావని, మేడూరు యశ్వంత్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఈదర శ్రీనివాస రెడ్డి, అనంత ఆచార్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ,తోట శ్రీనివాస్, మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు".ఎ సుబ్బారావు, నడ్డి నాగ మల్లీశ్వరి, ఫైరోజ్ ఖాన్,జిల్లా పదాధికారులు మోర్చా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, బిజెపి రాష్ట్ర మోర్చా పదాధికారులు, మండల అధ్యక్షులు, మండల ప్రశిక్షణ కన్వీనర్లు, కో -కన్వీనర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# ఘనంగా ప్రధాని మనసులో మాట...

**గుంటూరు సిటీ –ఫిబ్రవరీ :22(లక్ష్యం న్యూస్ )**
ప్రధాని మోడీ మన్ కి బాత్ 131 వ ఎపిసోడ్ ఈరోజు అడవితక్కెళ్ళపాడు లోని అంబేద్కర్ గురుకుల కళాశాలలో గుంటూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు డాక్టర్ దారా అంబేద్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాని మోడీ అవయవదానం, కేరళలోని త్రిశూర్ లో ఒకే చోట 500 రకాల వ్యవసాయ రకాలు పండించటం, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత జీవిత విశేషాలను పంచుకోవడం వంటి పలు రకాల అంశాలను ప్రస్తావించటం ద్వారా విద్యార్థులు పలు కొత్త విషయాలు తెలుసుకున్నారని గురుకుల కళాశాల ప్రిన్సిపల్ అన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించి విజేతలకు మన్ కీ బాత్ సర్టిఫికెట్లు ప్రిన్సిపల్ గారి చేతుల మీదుగా అందజేశారు. విజేతలైన విద్యార్థులు భారతదేశంలోని పలు ప్రతిష్టాత్మకమైన ప్రదేశాలు ఆయన బాబాసాహెబ్. అంబేద్కర్ దీక్ష భూమి, సంత రవిదాస్ దేవాలయం, పార్లమెంట్ భవనం, ఢిల్లీ ఎయిమ్స్ వంటి 9 ముఖ్య ప్రదేశాలను ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఉచితంగా తీసుకువెళ్తామని దారా అంబేద్కర్ తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు చుక్క నాగభూషణం, బిజెపి నాయకులు లక్ష్మణ్, ఏసుబాబు, అబ్రహం, పెరికల ఆనందరాజు మరియు కర్లపూడి రవి పాల్గొన్నారు.

# పునర్వివాహ కేటుగాడు అరెస్టు




తెనాలి ఫిబ్రవరి 22 (లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో ) పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఓ యువతని మోసం చేసి ఆమె వద్ద నుండి 12 లక్షల రూపాయలు తీసుకున్న వ్యక్తిని మూడో పట్టణ సీఐ ఎస్.సాంబశివరావు అరెస్టు చేశారు. ఆదివారం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెనాలికి చెందిన 34 ఏళ్ల యువతని, లంక గ్రామాల్లోని కొత్తూరులంక కు చెందిన అరవపల్లి వంశీ పెళ్లి చేసుకుంటానని, నమ్మించి ట్రాక్టర్ కొనుగోలు చేయాలని, అందుకు డబ్బు అవసరమని ఆమె వద్ద నుండి 12 లక్షల రూపాయలు తీసుకొని, ఈనెల 28వ తేదీనే తమ పెళ్లి అని, నమ్మబలికి చేసిన మోసాన్ని గ్రహించిన యువతీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి, అరెస్టు చేశామని సిఐ సాంబశివరావు తెలిపారు. నిందితుడికి గతంలోనే పెళ్లి అయిందని, విడాకులు తీసుకున్నానని నమ్మించి, యువతిని మోసం చేశాడని అన్నారు. వివిధ మాధ్యమాల్లో, ఇలాంటి ఆశలు చూపిస్తుంటారని, ఇటువంటివి నమ్మవద్దని ఆయన హెచ్చరించారు.

# ఈ నెల 23వ తేదీ సోమవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే, ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం.. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం: ఫిబ్రవరి 22, 2026**
ఈ నెల 23వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 9:30 గంటలకు ఉద్యోగుల గ్రీవెన్స్ డే, ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ఉద్యోగుల నుండి. ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు వారికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే మీకోసం కార్యక్రమానికి ముందుగా వారి నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ఆర్టీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యధా విధంగా జరుగుతాయికావున ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

# టిడ్కో గృహస్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తున్నాం.మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి



**- రూ.3.60 కోట్లతో 30 గదుల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాం.**
**- స్థానికంగా నివాసముంటూ, ఉపాధి లేని వారికే ఈ షాపులు కేటాయిస్తాం.**
**-దుకాణ సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీమంత్రి.**

చిలకలూరిపేట, ఫిబ్రవరి - 22 (లక్ష్యం న్యూస్)
5,520 టిడ్కో గృహాల్లో నివసించే పేద, మధ్యతరగతి వర్గాలకు ఉపయోగపడేలా, స్థానికంగా నివసించే కొన్ని కుటుంబాలకు ఉపాధి కల్పించేలా 52 ఎకరాల్లో నిర్మితమైన టిడ్కో ప్రాంగణంలోనే అధునాతన దుకాణ సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఆదివారం ఆయన చిలకలూరిపేట పట్టణ సమీపంలోని టిడ్కో ఇళ్ల వద్ద రూ.3.60 కోట్లతో నిర్మించ తలపెట్టిన దుకాణ సముదాయ నిర్మాణానికి (షాపింగ్ కాంప్లెక్స్) శంకుస్థాపన చేశారు. అనంతరం టిడ్కో గృహాలను పరిశీలించి, నివాసముంటున్న వారితో మాట్లాడిన ప్రత్తిపాటి వారు తెలియచేసిన సమస్యలు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.రూ.3.60 కోట్లతో 30 దుకాణాలతో నూతన షాపింగ్ కాంప్లెక్స్5,520 కుటుంబాలకు ఉపయోగపడేలా రూ.3.60 కోట్లతో 30 షాపులు వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, ఈ షాపులను స్థానికంగ నివసించే వారికే అందించే ఆలోచన చేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. టిడ్కో గృహాల్లో ఉండేవారికి అన్ని సౌకర్యాలు కల్పించాలన్న ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. కొత్తగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ ను 6 నెలల్లో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్టు ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కౌన్సిలర్ జంగా సుజాత, బేరింగ్ మౌలాలి, పాములపాటి శివమ్మ, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, మున్సిపల్ డి.ఈ అబ్దుల్ రహీమ్ టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

సోమవారం 23-2-2026

## చేసిన అప్పులకు లెక్కలు చెప్పే దమ్ముందా?



విశాఖపట్నం:లక్ష్యం న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో చేసిన అప్పులకు లెక్కలు చెప్పాలని, బడ్జెట్ కేటాయింపులతో పాటు ఏయే రంగాలకు ఎంతెంత ఖర్చు చేశారో చెప్పే దమ్ముందా అని వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ కుంభా రవిబాబు సవాల్ విసిరారు. విశాఖలోని పార్టీ సిటీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెవెన్యూ వృద్ధిలో దేశంలోనే అట్టడుగు స్థానంలో ఉందని కాగ్ లెక్కలు చెబుతుంటే.. 11.09 శాతం జీఎస్డీపీ వృద్ధి సాధించామని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పడం ప్రజలను మోసగించడమేనని అన్నారు. 20 నెలల్లోనే రూ.3.28 లక్షల కోట్ల అప్పులు చేసిన చంద్రబాబు.. ఐదేళ్లలో వైయస్ఆర్‌సీపీ చేసిన అప్పులను చేరుకున్నారని.. కానీ సూపర్ సిక్స్‌లో ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. వైయస్ఆర్‌సీపీ అధికారంలో ఉండగా రూ. 14 లక్షల కోట్లు అప్పులయ్యాయని కూటమి నాయకులు తప్పుడు ప్రచారం చేశారని, ఇప్పుడు వారే బడ్జెట్ సాక్షిగా వైయస్ జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు కేవలం రూ. 3.39 లక్షల కోట్లేనని చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. వైయస్ఆర్‌సీపీ హయాంలో పొదుపుగా పాలన చేసి గ్రామ సచివాలయాలు, విలేజ్ క్లీనిక్‌లు, ఆర్బీకే సెంటర్లు, ఇళ్ల నిర్మాణం, పోర్టులు, మెడికల్ కాలేజీలు.. తదితర నిర్మాణాలతో సంపద సృష్టించడం జరిగిందని, కానీ ఆదాయం సృష్టించి అప్పులు తీర్చేస్తామని చెప్పిన చంద్రబాబు మాత్రం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేశాడని కుంభా రవిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే... - అప్పులు చేయడంలోనే వృద్ధివైయస్ఆర్‌సీపీ హయాంలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. రూ.14 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రం శ్రీలంక అయిపోయిందని కూటమి నాయకులు తమకు ఇష్టమొచ్చినట్టు అసత్య ప్రచారం చేశారు. మేం అధికారంలోకి వస్తే సంపద సృష్టించి రాష్ట్రం అప్పులు తీర్చేస్తామని నమ్మబలికారు. వారి అబద్ధపు హామీలను నమ్మి ఓటేసిన ప్రజలను పూర్తిగా వంచించారు. సంపద సృష్టించడం పక్కన పెడితే 20 నెలల్లోనే రూ.3.28 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని దివాళా తీయించే పరిస్థితికి తీసుకొచ్చారు. ఇంత భారీగా అప్పులు చేసి కూడా ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. రాష్ట్ర రెవెన్యూ రాబడిలో వార్షికాభివృద్ధి కేవలం 1.97 శాతమే అయినా 11.09 శాతం జీఎస్డీపీ వృద్ధి రేటు సాధించామని ప్రచారం చేసుకుంటున్నారు. రాష్ట్ర ఆదాయం పెరగకుండా జీఎస్టీడీపీ ఎలా పెరుగుతుందని అడిగితే వారి వద్ద సమాధానం లేదు. గతేడాది ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏయే విభాగాలకు ఎంతెంత ఖర్చు చేశారో సభ ముందుంచాల్సిన ప్రభుత్వం దానికీ సమాధానం చెప్పడం లేదు. గతేడాది రాష్ట్ర పన్నులు పన్నేతర ఆదాయం అంచనాలు రూ. 1,25,126 కోట్లు కాగా, సవరించిన అంచనాల ప్రకారం రూ. 1,11,860 కోట్లకు తగ్గించారు. మొదటి 9 నెలల్లో వచ్చిన ఆదాయం రూ. 67,459 కోట్లు మాత్రమే. మిగిలిన మూడు నెలల్లో రూ. రూ.44,407 కోట్లు రావాలి. ఈ 9 నెలల్లో వచ్చిన ఆదాయం కన్నా ఈ మూడు నెలల్లో రెట్టింపు ఆదాయం రావాలి. ఇది సాధ్యమయ్యే పనేనా? గతేడాది కూడా పన్నుల్లో వచ్చిన వృద్ధి రేటు కేవలం 3.4 శాతం మాత్రమే. కానీ ప్రజలకు మాత్రం అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. ఈ ఏడాది రూ.3,32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ద్రవ్యలోటును రూ.78,868 కోట్లుగా, రెవెన్యూ లోటును రూ. 22 వేల కోట్లు చూపించి భారీగా అప్పులు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రధాన రాష్ట్రాల్లో ఆదాయ పెరుగుదల రేటు ఏ విధంగా ఉందని కాగ్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం చూస్తే అందులో చంద్రబాబు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అట్టడుగున ఉంది. అస్సాం, బీహార్ రాష్ట్రాలు కూడా ఏపీ కన్నా ముందు వరుసలో ఉండటం చంద్రబాబుకి చెంపపెట్టు లాంటిది. - వైయస్ జగన్ పాలనలో సంపద సృష్టిఏడాదిన్నర కాలంగా రాష్ట్రాన్ని అప్పుల కూపంలో ముంచేసిన చంద్రబాబు.. ఆ నెపాన్ని గత వైయస్ఆర్‌సీపీ పాలన మీద నెట్టే ప్రయత్నం చేస్తున్నట్టు ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో స్పష్టంగా కనిపించింది. లోతైన గాయాలు, ఆర్థిక విధ్వంసం, విధ్వంస పాలన అంటూ విష ప్రచారాన్ని కంటిన్యూ చేస్తూనే ఉన్నారు. వైయస్ఆర్‌సీపీహయాంలో 2019-24 మధ్య చేసిన అప్పు కేవలం రూ.3,39,540 కోట్లేనని బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో అప్పుల పెరుగుదల 22 శాతంగా ఉంటే, గత వైయస్ఆర్‌సీపీ హయాంలో కేవలం 15శాతమే పెరిగింది. కానీ వైయస్ జగన్ ఆర్థిక విధ్వంసానికి పాల్పడ్డారంటూ కూటమి నాయకులు ఇష్టానుసారం ప్రచారం చేశారు. గత వైయస్ఆర్‌సీపీ హయాంలో 15 వేల సచివాయాలు నిర్మించి 1.36 లక్షల మంది యువతకు శాశ్వత ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. నాడు-నేడు కింద 17,710 ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కి దీటుగా తీర్చిదిద్దారు. 10795 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అండగా నిలిచారు. మారుమూల ప్రాంతాలకు కూడా వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతో 10,032 విలేజ్ క్లీనిక్‌లు నిర్మించడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న 16,780 గవర్నమెంట్ ఆస్పత్రులను అభివృద్ధి చేసి అత్యాధునిక సదుపాయాలు కల్పించడం జరిగింది. అందరికీ ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించాలన్న సంకల్పంతో దేశ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా ఒకేసారి కొత్తగా 17 మెడికల్ కాలేజీలకు శంకుస్థాపన చేయడంతోపాటు 7 కాలేజీలను పూర్తి చేసి అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది. సువిశాల సముద్ర తీర ప్రాంతాన్ని ఆసరాగా చేసుకుని రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలన్న సంకల్పంతో 4 పోర్టులు, 10 హార్బర్లు, 6 ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటు చేశారు. డీబీటీ ద్వారా వివిధ పథకాల రూపంలో రూ 2.75 లక్షల కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగింది. ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత వైయస్ జగన్ గారికే దక్కుతుంది. మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆర్థిక విధ్వంసం అని ప్రచారం చేయడం సిగ్గుచేటు. - మూడు సిలిండర్లకే దిక్కులేదుసూపర్ సిక్స్‌ను అమలు చేశామని సంబరాలు చేసుకుంటున్న కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, 50 ఏళ్లకే పింఛన్ల హామీల ఊసెత్తడం లేదు. బడ్జెట్‌లో ఆయా పథకాలకు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. మూడేళ్లలో కొత్తగా ఒక్క పింఛన్ ఇవ్వకపోగా 5 లక్షల పింఛన్లు తీసేశారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీకి రుణాలిస్తామని చెప్పి మూడు బడ్జెట్‌లలో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కూటమి ప్రభుత్వ పాలనలో విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగులు, రైతులు, వ్యాపారులు.. అనే తేడా లేకుండా అన్ని వర్గాలను నిలువునా ముంచేశారు. కానీ వారు మాత్రం ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లలో జల్సాలు చేసుకుంటూ తిరుగుతున్నారు. కనీసం ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పిన హామీని కూడా అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వంగా కూటమి మిగిలిపోయిందని కుంభా రవిబాబు అన్నారు.

# జీవన రెడ్డి దారెటు...

కరీంనగర్, లక్ష్యం న్యూస్:

జగిత్యాల కాంగ్రెస్‌లో సీనియర్ నేత టి.జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య నడుస్తున్న ఆధిపత్య పోరు ఇప్పుడు కేవలం నియోజకవర్గానికే పరిమితం కావట్లేదు. రాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనంగా మారింది. దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండాను మోస్తూ, పార్టీ కష్టకాలంలోనూ అండగా నిలిచిన ఒక సీనియర్ నేత.. నేడు సొంత పార్టీలోనే 'మనుగడ' కోసం పోరాడాల్సి రావడం తీవ్ర చర్చకు దారితీస్తోంది.తెలంగాణ రాజకీయాల్లో 'క్లీన్ ఇమేజ్' ఉన్న అతికొద్ది మంది నేతల్లో జీవన్ రెడ్డి ఒకరు. కానీ, ప్రస్తుతం ఆయన ఎదుర్కొంటున్న పరిస్థితులు ఒక విధమైన రాజకీయ సంక్షోభాన్ని తలపిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ, కేడర్ గొంతుకగా నిలిచిన ఆయనకు.. తన ప్రత్యర్థిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లోకి రావడమే పెద్ద దెబ్బగా మారింది.గత ఎన్నికల్లో సంజయ్ కుమార్ చేతిలో జీవన్ రెడ్డి ఓడిపోయారు. అయితే, రాజకీయ సమీకరణాల్లో భాగంగా సంజయ్ కుమార్‌ను పార్టీలోకి చేర్చుకోవడం జీవన్ రెడ్డి వర్గానికి మింగుడుపడలేదు. అప్పటి నుండి నియోజకవర్గంలో ప్రోటోకాల్ విషయంలోనూ, అభివృద్ధి పనుల విషయంలోనూ ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే వాతావరణం నెలకొంది. పార్టీ కోసం దశాబ్దాలుగా జెండాలు మోసిన కార్యకర్తలను కాదని, నిన్నగాక మొన్న వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తుంటే ఇక మా ఉనికి ఎక్కడ? అనే ప్రశ్న జీవన్ రెడ్డి మద్దతుదారుల నుండి బలంగా వినిపిస్తోంది.ఇటీవల జరిగిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికలు ఈ విభేదాలను పతాక స్థాయికి తీసుకెళ్లాయి. పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వర్గానికి కాకుండా, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి చెందిన నేతకే చైర్మన్ పీఠం అప్పగించడం అగ్నికి ఆజ్యం పోసింది. ఈ క్రమంలో జీవన్ రెడ్డి తన అనుచరులను స్వతంత్రులుగా పోటీ చేయించి గెలిపించుకోవాల్సి రావడం, ఆయన పడుతున్న ఆవేదనకు అద్దం పడుతోంది. "ఇంకెంత కాలం ఈ అవమానాలు భరించాలి? పార్టీలో నా భవిష్యత్తు ఏంటో అర్థం కావడం లేదు" అని ఆయన బహిరంగంగా వ్యాఖ్యానించడం ఆయన మనస్తాపానికి నిదర్శనం. జీవన్ రెడ్డికి జరుగుతున్న అన్యాయంపై మరో సీనియర్ నేత జగ్గారెడ్డి స్పందించారు. "కష్టకాలంలో పార్టీని వీడని వారికి న్యాయం చేయాలి" అని అధిష్టానాన్ని కోరారు.జగిత్యాల ప్రజల్లో జీవన్ రెడ్డి పట్ల అపారమైన గౌరవం ఉంది. సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉండే 'మనసున్న నేత'గా ఆయనకు పేరుంది. ఇప్పుడు ఆయన రాజకీయ మనుగడే ప్రశ్నార్థకం కావడం పట్ల స్థానికంగా తీవ్ర సానుభూతి వ్యక్తమవుతోంది. ఒకవేళ జీవన్ రెడ్డి గనుక పార్టీని వీడితే, జగిత్యాలలో కాంగ్రెస్‌కు ఉన్న సంప్రదాయ ఓటు బ్యాంకు భారీగా దెబ్బతినే ప్రమాదం ఉంది.ఒకవైపు అధికారంలో ఉన్న పార్టీకి ఎమ్మెల్యేల మద్దతు అవసరమే అయినప్పటికీ, దశాబ్దాల చరిత్ర ఉన్న సీనియర్ నేతలను దూరం చేసుకోవడం పార్టీ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తుంది. జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేత పార్టీ వీడడం అంటే అది కేవలం ఒక నాయకుడిని కోల్పోవడం కాదు, నమ్మకమైన కేడర్‌ను కోల్పోవడమే. వచ్చే ఎన్నికల నాటికి ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, జీవన్ రెడ్డి ప్రత్యామ్నాయ దారి వెతుక్కోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం కలుగజేసుకుని, ఈ సీనియర్ వర్సెస్ వలస నేతల గొడవకు స్వస్తి పలకకపోతే జగిత్యాల కోటలో హస్తం పార్టీకి పతనం తప్పకపోవచ్చు

# మచిలీపట్నంలో అలరించిన హ్యాపీ సండే కార్యక్రమం















మచిలీపట్నం ఫిబ్రవరి 22 లక్ష్యం న్యూస్

యోగ ..సంగీతం ..డాన్స్ ... తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో హ్యాపీ సండే కార్యక్రమం అందరిని అలరించింది కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం మున్సిపల్ పార్కులో ఆదివారం ఉదయం ఈ కార్యక్రమం ఎంతో ఆహ్లాదకరంగా సాగింది రాష్ట్ర ప్రభుత్వం హ్యాపీ సండే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే దానిలో భాగంగా అన్ని జిల్లాల్లోనూ ఈ హ్యాపీ సండే కార్యక్రమాలు జరుగుతున్నాయి దానిని పురస్కరించుకుని మచిలీపట్నంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగాతో పాటు డాన్స్ పాటలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి మున్సిపల్ కమిషనర్ సుబ్బరాజు ,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, జిల్లా స్పోర్ట్స్ అధికారిణి ఝాన్సీ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్ యోగ గురువర్యులు ముదిగొండ శాస్త్రి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని హ్యాపీ సండే విశిష్టతను తెలియజేశారు.మచిలీపట్నంలో అలరించిన హ్యాపీ సండే కార్యక్రమం యాంకర్ వాయిస్... యోగ ..సంగీతం ..డాన్స్ ... తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో హ్యాపీ సండే కార్యక్రమం అందరిని అలరించింది కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం మున్సిపల్ పార్కులో ఆదివారం ఉదయం ఈ కార్యక్రమం ఎంతో ఆహ్లాదకరంగా సాగింది రాష్ట్ర ప్రభుత్వం హ్యాపీ సండే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే దానిలో భాగంగా అన్ని జిల్లాల్లోనూ ఈ హ్యాపీ సండే కార్యక్రమాలు జరుగుతున్నాయి దానిని పురస్కరించుకుని మచిలీపట్నంలో జరిగిన ఈ కార్యక్రమంలో యోగాతో పాటు డాన్స్ పాటలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి మున్సిపల్ కమిషనర్ సుబ్బరాజు ,జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి





గోపీచంద్, జిల్లా స్పోర్ట్స్ అధికారిణి ఝాన్సీ, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్ యోగ గురువర్యులు ముదిగొండ శాస్త్రి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని హ్యాపీ సండే విశిష్టతను తెలియజేశారు.

# ఆ ఒక్కరూ ఎవ్వరు...

హైదరాబాద్, లక్ష్యం న్యూస్:

తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 26న నోటిఫికేషన్ విడుదల కానుండగా, మార్చి 16న పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం కాంగ్రెస్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న అభిషేక్ మను సింఘ్వీతో పాటు, బిఆర్ఎస్ సభ్యుడు కె.ఆర్. సురేష్ రెడ్డి పదవీకాలం ముగియనుంది. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఈ రెండు స్థానాల కోసం పోటీ ప్రారంభమయింది. ఇప్పటి వరకూ సీనియర్ నేతలను పట్టించుకోలేదని, ఈసారైనా పార్టీ విధేయులకు రాజ్యసభర స్థానాలను ఇవ్వాలన్న డిమాండ్ ఎక్కువగా వినపడుతుంది. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పార్టీకోసం కష్టపడిన వారికి ఇప్పటి వరకూ ఛాన్స్ ఇవ్వకపోవడాన్ని తప్పు పడుతుంది.శాసనసభలో ప్రస్తుత పార్టీల బలాబలాలను పరిశీలిస్తే, అధికార కాంగ్రెస్ పార్టీ ఈ రెండు స్థానాలను సునాయాసంగా కైవసం చేసుకునేలా కనిపిస్తోంది. రాజ్యసభ ఎన్నికల గెలుపు లెక్కల ప్రకారం, రెండు స్థానాలు ఖాళీగా ఉన్నప్పుడు ఒక్కో అభ్యర్థి గెలవడానికి దాదాపు 40 నుంచి 41 మొదటి ప్రాధాన్యత ఓట్లు అవసరం. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు ఉన్న 64 మంది స్వంత ఎమ్మెల్యేలతో పాటు, ఇతర పార్టీల నుండి చేరిన వారితో కలిపి మొత్తం బలం 75 దాటడంతో, ఇద్దరు అభ్యర్థులను గెలిపించుకోవడానికి అవసరమైన 82 ఓట్లకు కాంగ్రెస్ అత్యంత సమీపంలో ఉంది. మజ్లిస్ మద్దతు ఎటూ కాంగ్రెస్ పార్టీకే లభిస్తుంది. అందుకే రెండు స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందిప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పరిస్థితి ఈ ఎన్నికల్లో కొంత ఇబ్బందికరంగానే ఉంది. ఆ పార్టీకి ప్రస్తుతం ఉన్న 27 మంది ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఒక సీటు గెలవడానికి కూడా సరిపోదు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్న బీజేపీ ఓటింగ్ కు హాజరు కాకపోవచ్చు. పైగా, రెండో ప్రాధాన్యత ఓట్ల విషయంలోనూ అధికార పక్షానికే స్పష్టమైన ఆధిక్యం ఉండటంతో బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టినా పోటీ ఇవ్వడం కష్టమే. కాంగ్రెస్ అధిష్టానం ఒక సీటును జాతీయ స్థాయి నేతకు, మరో సీటును సామాజిక సమీకరణాల దృష్ట్యా రాష్ట్ర స్థాయి నేతకు కేటాయించే అవకాశం ఉంది. అయితే ఆ ఒక్క సీటు ఎవరికి అన్నది ఇంకా తేలలేదు. జగ్గారెడ్డి మాత్రం వీహెచ్ కు, కుసుమ కుమార్ లకు ఇవ్వాలంటూ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అయితే పార్టీ భవిష్యత్ ప్రయోజనాలు, రాజకీయ సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని అంటున్నారు. మరి ఆ ఒక్కరు ఎవరో?

# కొత్త నేతలను వెతికే పనిలో కాంగ్రెస్

హైదరాబాద్, లక్ష్యం న్యూస్:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత నుంచి వరుసగా సాధిస్తున్న రాజకీయ విజయాలు, పాలనాపరమైన సంస్కరలపై కాంగ్రెస్ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికలు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఏఐసీసీ అగ్రనాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మంత్రుల బృందం గురువారం ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టబోయే భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగావచ్చే అసెంబ్లీ ఎన్నికలపై కూడా ఫోకస్ పెట్టినట్టు స్పష్టం చేసింది. పదివేల కంటే ఎక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయిన వారిని ఇన్‌ఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించాలని ఆదేశించారు. తెలంగాణలో గత రెండేళ్లలో పార్టీ సాధిస్తున్న పురోగతిని సమీక్షించడానికి ముఖ్యమంత్రి, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడిని ఢిల్లీకి పిలిపించిన అధిష్ఠానం, దాదాపు రెండు గంటలపాటు లోతైన చర్చలు జరిపింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక మొదలు కొని ఇటీవల ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల వరకు కాంగ్రెస్ సాధించిన ఫలితాల పట్ల మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుమారు 80 శాతం మంది ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ఆస్వాదిస్తున్నారని, మున్సిపల్ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనమని ఖర్గే కొనియాడారు. ఇప్పటి వరకు అన్ని సానుకూలంగా సాగాయని, భవిష్యత్‌లో కూడా ఇదే పట్టుదలతో మంచి ఫలితాలు సాధించాలని నాయకత్వానికి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలోనే మంత్రులు తమ శాఖల పనితీరును, అమలు చేస్తున్న కీలక పథకాలను అధిష్ఠానానికి వివరించారు. సమ్మక్క సారలమ్మ జాతరను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించిన తీరును మంత్రి సీతక్క వివరించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, వరి ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివేదిక ఇచ్చారు. పేదలకు ఇళ్ల నిర్మాణం, భూభారతి కార్యక్రమం ద్వారా చేపట్టిన భూసర్వే వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పామాయిల్ తోటల పెంపకం, దాని వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. గిగ్ వర్కర్స్ కోసం ప్రభుత్వం తీసుకురా బోతున్న కొత్త విధానం గురించి మంత్రి వివేక్ వివరించగా, ఈ చట్టాన్ని వీలైనంత త్వరగా తీసుకురావాలని రాహుల్ సూచించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబమైన సమ్మక్క- సారలమ్మ జాతర నిర్వహణపై రాహుల్ గాంధీ ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ఈ జాతర చరిత్ర, ప్రభుత్వం అక్కడ చేపట్టిన కొత్త నిర్మాణాల గురించి తెలుసుకున్న ఆయన, సమ్మక్క-సారలమ్మపై జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా ఒక సినిమా తీస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. జాత విజయవంతం కావడంపై అభినందిస్తూ తనను కూడా ఆహ్వానించి ఉంటే వచ్చే వాళ్లమని అన్నారు. పాలనతో పాటు పార్టీ అంతర్గత వ్యవహారాలపై కూడా ఢిల్లీ వేదికగా చర్చ జరిగింది. ఇటీవల ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై విమర్శలు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశంపై అధిష్ఠానం ఆరా తీసింది. త్వరలోనే ఆయనను ఢిల్లీకి పిలిపించి మాట్లాడతామని అగ్రనేతలు అన్నట్టు తెలుస్తోంది. అలాగే రాజ్యసభ ఎన్నికల అంశంపై మరో రెండు రోజుల్లో ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్‌తో విడిగా చర్చించనున్నారు. పార్టీని బలోపేతం చేసే క్రమంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో పదివేల కంటే ఎక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయిన నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులను మార్చాలని హైకమాండ్ ఆదేశించింది. మరోవైపు కరీంనగర్ కార్పొరేషన్ ఫలితాల విషయంలో మాత్రం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆ స్థానాన్ని ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదని రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ ప్రశ్నించగా, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఇచ్చిన వివరణ పట్ల వారు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. రాష్ట్ర మంత్రివర్గమంతా ఢిల్లీ పర్యటనకు వెళ్లడంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలను మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ఫామ్‌హౌస్ నుంచి పాలన చేయడం తప్పని, జాతీయ పార్టీ నాయకత్వానికి కలవడం ఎలా తప్పు అవుతుందని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ దిల్లీలో పార్టీ కార్యాలయం ఎందుకు నిర్మించిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల్లో అత్యధికం ఇప్పటికే అమలు చేస్తున్నామని, కేసీఆర్‌లా తాము ప్రజలను వదిలేసి పోయే రకం కాదని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా మార్చి రెండో వారానికిల్లా నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. మిగిలిన పీసీసీ కార్యవర్గ పోస్టులు, జిల్లా, బ్లాక్ కమిటీలను కూడా అదే గడువులోగా భర్తీ చేస్తామని మహేష్ కుమారు గౌడ్ వెల్లడించారు. ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో పని చేయడం వల్లే స్థానిక సంస్థల్లో మంచి ఫలితాలు వచ్చాయని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ వివరించారు.

# ప్రతిభవంతుల గుర్తింపే ప్రభుత్వ లక్ష్యం

సిద్దిపేట లక్ష్యం న్యూస్:

సిద్దిపేట జిల్లాలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే భాగంగా క్రీడా పోటీలను నిర్వహించి, ప్రతిభావంతులను గుర్తింపు జరిగే విధంగా చీఫ్ మినిస్టర్ కప్ 2025 రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు సిద్దిపేట జిల్లా రంగనాయక సాగర్ ప్రాజెక్టు పై జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసినప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్పు పేరిట గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను గుర్తించడానికి, ప్రతిభా గల క్రీడాకారులకు ప్రోత్సాహకాలుగా అందజేస్తున్నట్లు వారు చెప్పారు.. ప్రతిభ ను గుర్తించి శిక్షణ ఇవ్వడానికి శిక్షకుల నియామకం చేపడుతున్నట్లు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక ఎదుగుదలకు ఉపయోగపడుతుంది అని చెప్పారు. పల్లెల నుంచి ప్రపంచ స్థాయి వరకు ఆటలనే నినాదం మేరకు ఈ పోటీలను గ్రామస్థాయి నుండి నిర్వహించి ప్రతిభావంతులు పంపుతామన్నారు..విద్యార్థులు యువకులు పెట్టే అవకాశాన్ని ఉపయోగించుకొని తన ప్రతిభను చాటి ఒలంపిక్ స్థాయిలో ఎదగాలని కోరారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు యువకులు పాల్గొన్నారు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సైకిల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస్, కోశాధికారి చింతకింది శ్రీనివాస్, జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ సౌందర్య, ఖేలో ఇండియా కోచ్ సంజీవ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ మంగారెడ్డి, సిద్దిపేట్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చిన్నకోడూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, చంద్లాపూర్ సర్పంచ్ శేఖర్, మాజీఎఫ్ సెక్రటరీ పాతూరి సుజాత, రామేశ్వర్ రెడ్డి, మాలతి, సువర్ణ లత, ఉప్పలయ్య, సిద్దిపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోచులు సైక్లిస్టులు తదితరులు పాల్గొన్నారు.సైక్లింగ్ టెక్నికల్ టీం గా దత్తాత్రేయ, విజయ్ కాంత్ రావు, విజయభాస్కర్, అల్లాడి కృష్ణ, ధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు.

# పరకామణి కేసు - కొత్త కుట్రలకు తెర

తిరుపతి: లక్ష్యం న్యూస్:రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో ఉన్న పరకామణి కేసును రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా, తనకు నచ్చిన వారిని వేధించడం కోసమే సీఎం చంద్రబాబు మళ్ళీ తెరపైకి తెస్తున్నారని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం తిరుపతిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను, డైవర్షన్ రాజకీయాలను ఆధారాలతో సహా ఎండగట్టారు. పరకామణి కేసుకు సంబంధించి గతంలోనే హైకోర్టు ఆదేశాల మేరకు ఏసీబీ, సీఐడీ విభాగాలు రెండు నెలల పాటు క్షుణ్ణంగా విచారణ చేశాయని భూమన గుర్తు చేశారు. ఇద్దరు డీజీ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో విచారణ పూర్తి చేసి కోర్టుకు నివేదిక సమర్పించారని, ప్రస్తుతం మూడు వ్యాజ్యాలు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాన్ని మళ్ళీ తిరగదోడి, కొత్తగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని చూడటం కేవలం ప్రజల దృష్టిని మళ్ళించడానికేనని ఆయన తేల్చి చెప్పారు. త్వరలోనే దీనిపై టీటీడీ ద్వారా ఫిర్యాదు చేయించి కొత్త కేసు బనాయించేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఇందులో భాగంగా అత్యంత అవినీతిపరుడిగా ముద్రపడిన ఒక డిఎస్పీకి ఈ విచారణ బాధ్యతలు అప్పగించి, తమకు కావాల్సిన వారిని నిందితులుగా ఏరుకుని వేధించాలని ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్న సమాచారం తమ వద్ద ఉందన్న భూమన... రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి దగ్గర నివేదికలు ఉండగా, మళ్ళీ విచారణ కోరడం న్యాయ వ్యవస్థను కించపరచడమేనని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు కేవలం తన రాజకీయ ఉనికి కోసం దైవత్వాన్ని, న్యాయ వ్యవస్థను అపహాస్యం చేస్తున్నారని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "శ్రీ వేంకటేశ్వరస్వామి దిగొచ్చి తనను కాపాడాడని చెప్పుకునే చంద్రబాబు.. తాను చేసిన పాపాల వల్లే అలిపిరిలో క్లైమోర్ మైన్స్ పేలాయని ఎందుకు అనుకోరని ప్రశ్నించారు. శివుడి మెడలోని పామును పట్టుకుని ఏదో చేస్తానని మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. అపచారాలు చంద్రబాబు చేస్తూ.. ఎదుటివారిపై నెట్టడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య" అని మండిపడ్డారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలోని సిట్ ..లడ్డూ ప్రసాదంలో ఎలాంటి జంతువుల కొవ్వు లేదని, వైయస్ఆర్‌సీపీకి ఇందులో సంబంధం లేదని తేల్చి చెప్పినా చంద్రబాబు మళ్లీ అబద్ధాలకు తెరలేపారని భూమన ఆగ్రహించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి దేవుడి ప్రసాదంపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సర్వోన్నత న్యాయస్థానం మందలించినా చంద్రబాబులో మార్పు రాలేదని ధ్వజమెత్తారు. కల్తీ నెయ్యి మూలాలు చంద్రబాబు సొంత సంస్థలైన హెరిటేజ్, ఇందాపూర్ డెయిరీల దగ్గరే ఉన్నాయని, వీటిపై ప్రజలకు మరింతగా వివరిస్తామని తేల్చి చెప్పారు. లడ్డూ విషయంలో ప్రజల్లో వ్యతిరేకత రావడంతో, దృష్టి మళ్లించడానికి చంద్రబాబు ఇప్పుడు పాత పరకామణి కేసును తెరపైకి తెస్తున్నారని భూమన తేల్చి చెప్పారు. చంద్రబాబు ఎన్ని కుట్రలకు పాల్పడ్డా, ఎంతటి డైవర్షన్ పాలిటిక్స్ చేసినా సత్యం దాగి ఉండదని, భగవంతుడు మరియు న్యాయస్థానాలు చంద్రబాబుకు బుద్ధి చెప్పడం ఖాయమని భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...

సిట్ నివేదికతో తప్పుడు ప్రచారానికి తెరతీసిన బాబు...

ఎన్ డీ డీ బీ రిపోర్టు చూసి ఆ నెయ్యిలో ఆవుకొవ్వు కలిపారని నేను చెప్పాను కానీ, లేనిపోని సమస్యలు సృష్టించడానికే వైయస్ఆర్‌సీపీ వాళ్లు సుప్రీం కోర్టుకు వెళ్లారని చెప్పాడు. లేని పోని సమస్యలు సృష్టించడానికి ఎవరైనా సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్తారా? ఇది తీవ్ర అభ్యంతరకరం. సమస్యలు మీరు సృష్టిస్తున్నారు కాబట్టే..మా పార్టీ నేతలు దేశ సర్వోన్నత న్యాయ స్థానానికి వెళ్లారు. మీరు చేసింది తప్పు అని, బాధ్యతగల ముఖ్యమంత్రి పదవిలో ఉండి మీరు అలా మాట్లాడకూడదని కూడా సుప్రీం కోర్టు మందలించింది. మరి లేని పోని సమస్యలు సృష్టిస్తున్నది ఎవరు చంద్రబాబూ? మీకు సుప్రీం కోర్టు అన్నా కూడా లెక్కలేదా? మీరు భ్రమలో ఉండి మాట్లాడుతున్నారు. మీరు తప్పు చేసి, సుప్రీం కోర్టు పర్యవేక్షణలోని సిట్.. లడ్డూ ప్రసాదంలో ఎలాంటి జంతుకొవ్వు, పంది కొవ్వు లేదని తేల్చి చెప్పడంతో పాటు వైయస్ఆర్‌సీపీ నేతలకు దీనికి ఏ సంబంధం లేదని కూడా చెప్పారు. ఇన్ని చేసిన తర్వాత కూడా ఇప్పుడు మళ్లా నేను ఇన్ని రోజులు మౌనంగా ఉన్నాను.. ఇప్పుడు ఉండే ప్రసక్తే లేదు తమ్ముళ్లూ అంటూ మరలా తప్పుడు ప్రచారానికి తెరతీస్తున్నాడు.

మీ హయాంలోనే.. ఫ్లేవర్డ్ ఘీ సాక్షిగా కల్తీ నెయ్యి..

మీరు ఎంత తప్పుడు ప్రచారం చేసినా... కల్తీ నెయ్యి మూలాలు మీ హెరిటేజ్, ఇందాపూర్ డెయిరీల దగ్గరే ఉన్నాయన్న విషయాన్ని ప్రజలకు చెప్పడం మాత్రం ఆపేది లేదు. కల్తీకి మూలాలు మీ ఉత్పత్తి




సంస్థ అయిన ఇందాపూర్ నుంచి మీరు తీసుకొచ్చిన బోలేబాబా డెయిరీ వరకు కల్తీ వ్యవహారం ఎలా సాగిందో

ప్రజలందరికీ మరింత వివరంగా చెబుతాం.

2019-24 మధ్య స్వామివారి లడ్డూలు సువాసన వచ్చిందా? తమ్ముళ్లూ అంటూనే రాలేదు కదా అని తానే చెబుతున్నాడు. అసలు లడ్డూ సువాసన రావడానికి 2018లోనే ఫ్లేవర్డ్ ఘీని రోజుకు 975 కేజీల చొప్పున రూ.5 కోట్ల విలువైన నెయ్యి ఎందుకు కొన్నారు చంద్రబాబూ? లడ్డూపై సువాసన రావడానికి నెయ్యి అద్దారు అంటే మీ హయాంలో కల్తీ నెయ్యి వాడారు అనే కదా అర్థం? దీనికి సమాధానం చెప్పకుండా, మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. చనిపోయిన వాళ్లను పరామర్శించరు, తప్పు చేసిన వాళ్లను పరామర్శిస్తారని మా నాయకుడు వైయస్.జగన్ ని విమర్శిస్తున్నారు. మీరు తప్పుడు కేసులతో మా నాయకులను జైల్లో నెడుతున్నారు, అలా అన్యాయమైన నాయకులనే పరామర్శిస్తున్నారు.

మీరు తీసుకొచ్చిన సంస్థలే నెయ్యి కల్తీలకు మూలాలు...

తాను అధికారంలోకి వచ్చిన వెంటనే లడ్డూ నాణ్యత పెంచడానికి శ్యామలరావును ఈవో గా నియమిస్తూ రెండో ఫైలుపై సంతకం చేశానని చెప్పిన చంద్రబాబు.. అదే శ్యామలరావును 20 నెలల కూడా ఉంచకుండా ఎందుకు పంపించావ్ చంద్రబాబూ? అదే శ్యామలరావుతో నెయ్యికి బదులుగా ఆవుకొవ్వు కలపారని చెప్పించి, పంపించారు. సిట్ మెట్టికాయలు వేసినట్టుగా నివేదిక సమర్పించినా ఇంకా అబద్ధాలు చెబుతున్నారు. ఇప్పుడు కొత్తగా హెరిటేజ్ కు ముడిపెతున్నామని చెబుతున్నారు. ఉన్నదే మేం చెబుతున్నాం. మీరు తీసుకొచ్చిన సంస్థలే కల్తీకు మూలాలు అన్న విషయాలనే మా పార్టీ బయటపెట్టిది. అక్రమాలకు మూలసూత్రధారులు మీరే అని చెప్పాం. లేకపోతే మీరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు.

7 కొండల జీవో రద్దు చేస్తానన్నది నువ్వు కాదా బాబూ...

ఏడు కొండలు కోసం 746 జీవో తెచ్చి.. 352 కిలోమీటర్ల పరిధి అంతా తిరుమల క్షేత్రం అని నిర్ణయించిందే వైయస్ రాజశేఖర్ రెడ్డి అయితే... చంద్రబాబు మీరు అదే 2009 ఎన్నికల సభలో జీవో 746 రద్దు చేస్తామని మైనార్టీల సభలో మాట్లాడిన వ్యక్తి మీరు. ఏం మాట్లాడినా చెల్లుతుందన్న ధీమాతో నెయ్యి కల్తీ విషయంలో కూడా మీరు, మీ మంత్రులు, మీ పత్రికలు, ప్రసారమాధ్యమాల ద్వారా మా మీద నిరంతరం విష ప్రచారం చేస్తున్నారు. లడ్డూ విషయంలో జనంలో తీవ్రవ్యతిరేకత మూటగట్టుకున్నామని గ్రహించిన మీరు.. ఒకవైపు వైయస్ఆర్‌సీపీని తిడుతూనే పరకామణి కేసును తిరగదోడాలని నిర్ణయించారు.

వేధింపుల కోసమే మరలా పరకామణి కేసు..

వాస్తవానికి పరకామణి కేసుకు సంబంధించి రెండు నెలలు పాటు ఏసీబీ, సీఐడీ కలిపి ఇద్దరు డీజీ స్థాయి అధికారులు, హైకోర్టు ఆదేశాల ప్రకారం విచారణ చేయించి కోర్టుకు నివేదించారు. దానికి సంబంధించి మూడు వ్యాజ్యాలు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దగ్గర పెండింగ్ లో ఉండగా.. సీఎం చంద్రబాబు పరకామణికి సంబంధించి మరలా ఎఫ్ ఐ ఆర్ ను వేయాలని నిర్ణయించినట్లు సమాచారం. అత్యంత అవినీతి పరుడిగా ముద్రపడిన ఒక డిఎస్పీకి ఆ బాధ్యతలు అప్పగించి తనకు కావాల్సిన రీతిలో నిందితులను ఏరుకుని వాళ్లందరినీ వేధించడానికి రేపో, ఎల్లుండో మరలా కొత్తగా ఎఫ్ ఐ ఆర్ తీసుకుని వస్తూ.. టీటీడీ చేతనే మరలా ఫిర్యాదు చేయించే పని చేస్తున్నారని మాకు సమాచారం వచ్చింది. అందుకే మీరు చెప్పినట్లు వినే వ్యక్తిని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా తెచ్చుకున్నారని తిరుమల తిరుపతి దేవస్థానంలో మాట్లాడుకుంటున్నారు. ఈ కేసుకు సంబంధించి సీఐడీ సిట్ నివేదిక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దగ్గర ఉంటే మరలా ఆ కేసును తిరగదోడి, కొత్త కేసును బనాయించాలన్న ఆలోచన ఎందుకు? మరలా మా మీద రోజూ విష ప్రచారం చేయడం ద్వారా డైవర్షన్ కోసమే ఇలా చేస్తున్నారు. దీనికోసం అవినీతి అధికారులను ఎన్నికుని, అత్యంత అవినీతి అధికారి అయిన డిఎస్పీకి విచారణ బాధ్యతలు అప్పగించనున్నారన్న సమాచారం మాకు ఉంది. ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రభుత్వం చేస్తున్న ఈ చర్య న్యాయస్థానాన్ని కించపరచటమే. సర్వోన్నత న్యాయ స్థానాన్ని లెక్కచేయని తనమే. సుప్రీం కోర్టు అదేశం మేరకు సీబీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి సిట్ నివేదికను లెక్కచేయకుండా .. ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసిన ఈ ప్రభుత్వం, ఇవాళ రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి దగ్గర ఉన్న వ్యాజ్యాలను కూడా లెక్కచేయకుండా పరకామణి కేసుపై కొత్త ఫిర్యాదు తో విచారణ చేయించాలనే కుట్రకు పాల్పడుతోంది.

పోలీసు సంక్షేమంపైనా చిన్నచూపు...

వాస్తవానికి పోలీసులు రెండేళ్లుగా సరండర్ లీవులు లేవు, ప్రమోషన్లు లేవు, టీఏలు లేవు, ముద్దాయిలను కోర్టులకు తీసుకెళ్లడానికి మా దగ్గర వాహనాలు లేవని డీజీపీ ప్రకటించడం దారుణం. కూటమి కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఆశ్చర్యకరంగా 130 మంది సీఐలు వీఆర్ లో ఉన్నారు. వీళ్లు జీతాలు లేకుండా నలిగిపోతున్నారు. ఇంత మంది వీఆర్ లో ఉండడంతో. అతి ముఖ్యమైన పోలీస్ స్టేషన్లలో పోలీస్ అధికారులు లేరు. తిరుమల కొండ సహా చాలా ముఖ్యమైన పోలీస్ స్టేషన్లలో అధికారులు లేరు. ఇవి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది.

మీ గత చరిత్ర ఇదే చంద్రబాబు...

నేను శాంతపరుడునని చెప్పుకునే చంద్రబాబు... మీరు మీ గతాన్ని మర్చిపోవద్దు. ఎన్టీఆర్ అభిమాని మల్లెల బాబ్జీ, సీఎం సెక్రటరీ రాఘవేంద్రరావు, 37 ఏళ్ల క్రితం కాపులకు అత్యంత ప్రీతిపాత్రుడైన వంగవీటి రంగా మరణాల వెనుక మీ హస్తం ఉందన్న ఆరోపణలు మీరు ఎదుర్కోలేదా? సాక్షాత్తూ ఆనాటి హోంమంత్రి హరిరామజోగయ్య తన ఆత్మకథలోనే రంగా గారి హత్యకు చంద్రబాబు కారణం అని రాసిన మాట వాస్తవం కాదా? మీ మీద ఆరోపణలు మర్చిపోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడ్డం సరికాదు. ప్రతిక్షణం తాను చేసిన తప్పులను సమర్ధించుకుంటూ.. ఎదుట వారి మీద తప్పులు బనాయిస్తూ, డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడ్డం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ఇవి ఎల్లకాలం సాగవని భూమన కరుణాకర్ రెడ్డి హెచ్చరించారు.

పాత్రికేయుల ప్రశ్నలకు బదులిస్తూ..

వన్ మ్యాన్ కమిషన్ వేయడం చట్టవ్యతిరేకమే కాదు, సుప్రీం కోర్టు ను ధిక్కరించడం, అవహేళన చేయడమే. సుప్రీం కోర్టు ఆదేశాలతో ఏర్పాటైన సిట్ దర్యాప్తు మీద నమ్మకం లేదన్నట్టు... ఏకసభ్య కమిషన్ ను నియమించారు. సుప్రీం కోర్టు చంద్రబాబుకు మెట్టికాయలు వేయడం ఖాయమని భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

# తీవ్ర సంక్షోభంలో వ్యవసాయం




తాడేపల్లి: లక్ష్యం న్యూస్:

రాష్ట్రంలో వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతోందని, దీని వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతోందని, బడ్జెట్ లో ప్రభుత్వం పెట్టిన ఆదాయం లెక్కలు చూస్తేనే ఇది అర్దమవుతోందని వైయస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి ఎంవీఎస్ నాగిరెడ్డి ఆక్షేపించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మీద ఆధారపడిన రాష్ట్రం ఇప్పుడు వ్యవసాయ సంక్షోభంతో పూర్తిగా తిరోగమనంలో వెళ్తోందన్నారు. తగ్గిపోయిన పన్ను వసూళ్లే ఇందుకు నిదర్శమని తెలిపారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా చేస్తానని ఇప్పుడు ప్రభుత్వం చెప్తోందని, కానీ అప్పట్లో వైఎస్సార్, జగన్మోహన్ రెడ్డి విద్యుత్ బకాయిల రద్దు, ఉచిత విద్యుత్ తో ఎప్పుడో చేశారని ఎంవీఎస్ నాగిరెడ్డి స్పష్టం చేశారు. ప్రెస్ మీట్ లో నాగిరెడ్డి ఇంకేమన్నారంటే..

తిరోగమనంలో రాష్ట్రం

రెండు రోజుల క్రితం జగన్ మోహన రెడ్డి గారు బడ్జెట్ లో ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు ఎలా ఉందనే అంశంపై ప్రెస్ మీట్ పెట్టారు. ప్రతీ హామీ ఎంత మందికి అమలు చేస్తున్నారు, ఎంత మందికి ఎగ్గొట్టారనే అంశాలపై మాట్లాడారు. ఇందులో ఆయన మాట్లాడిన వ్యవసాయం సహా ఏ అంశంపైన అయినా ప్రభుత్వం స్పందిస్తుందేమో అని చూశాం కానీ సమాధానం రాలేదు. దీంతో జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన అంశాలన్నీ నిజమేనని తేలిపోయింది. 2025-26 బడ్జెట్ అంచనాల్లో రెవెన్యూ వసూళ్లు 2 కోట్ల 17 లక్షల 976.53 కోట్లు చూపిస్తే, సవరించిన లెక్క లక్షా 96 వేల 903.53 కోట్లకు తగ్గింది . అంటే 9 నెలల్లో 21,073 వేల కోట్ల ఆదాయం తగ్గిపోయింది. అంటే మైనస్ 9.66 శాతం అన్నమాట. ఈ సంవత్సరం మళ్లీ రెవెన్యూ వసూళ్లు 2,34, 140.14 కోట్లకు పెరుగుతాయని చూపించారు. 21 వేల కోట్ల మైనస్ కు వెళ్లిన తర్వాత ఒక్కసారిగా 37 వేల కోట్లకు అంటే ప్లస్ 18.91% పెరుగుతుందని ఎలా చూపిస్తారు. అదే 2025-26 సంవత్సరానికి రాష్ట్ర పన్ను వసూళ్లు బడ్జెట్ అంచనాల్లో 1,28,126 కోట్లు పెట్టారు. సవరించిన లెక్క చూస్తే 1, 11,865 కోట్లకు అంటే 16,261 కోట్లు తగ్గిపోయింది. అంటే 9 నెలల్లోనే 12.69 శాతం తగ్గిపోయింది. ఈసారి మళ్లీ బడ్జెట్ లో పన్ను వసూళ్ల అంచనా 1,37,320 కోట్లకు పెరుగుతుందని చూపించారు. అంటే 22.75 శాతం పెరుగుతుందని చూపించారు. రాష్ట్రం ఎంత సంక్షోభంలో ఉందో దీన్ని బట్టి అర్దమవుతోంది. వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రం ఈ రంగంలో తిరోగమనంలో ఉందని తెలుస్తోంది.

పడిపోతున్న పన్ను వసూళ్లు

రైతు కానీ, కౌలు రైతు కానీ, వ్యవసాయ కార్మికుడు కానీ తన ఆదాయం పెరిగి నిత్యావసరాలు కొనుక్కుంటే రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. కానీ మద్దతు ధరలు లేక అమ్ముకునే పరిస్థితుల్లోకి వెళ్లడం, ఉత్పత్తి తగ్గిపోవడం వంటి కారణాలతో వ్యవసాయం సంక్షోభంలోకి వెళుతోంది. ఇలాంటి ప్రధాన కారణాలను పక్కనబెట్టి బడ్జెట్ అంచనాలు పెంచుకుంటూ పోవడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదు. మూలధన వసూళ్లు మాత్రం తగ్గలేదు. అప్పులు 80,456.5 కోట్లు తీసుకుంటామని బడ్జెట్ లో చెప్పి 79456 కోట్లు 9 నెలల్లోనే తీసుకున్నారు. ఇతర రుణాలు 1500 కోట్లు చూపించి 2496 కోట్లు తీసుకున్నారు. ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది అనేది ప్రత్యక్ష పన్ను వసూళ్లలోనే కనిపిస్తోంది. రాష్ట్రంలో 2024-25లో వరి సాగు 13.97 లక్షల హెక్టార్లలో జరిగింది. 78.28 లక్షల టన్నులు ఉత్పత్తి జరిగింది. 2025-26 ఖరీఫ్ లో 15.59 లక్షల హెక్టార్లలో సాగు జరిగింది. అంటే గత సంవత్సరం కంటే లక్షా 65 వేల హెక్టార్లలో సాగు పెరిగింది. ఉత్పత్తి చూసుకుంటే మాత్రం 78.5 లక్షల టన్నులు మాత్రమే జరిగింది. ఇవి కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ పరిధిలోని యూనిఫైడ్ పోర్టల్ ఫర్ అగ్రికల్చర్ స్టాటిస్టిక్స్ డేటా ఇది. పెరిగిన సాగు ప్రకారం చూస్తే 9 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి పెరగాలి. కానీ లక్ష టన్నుల ధాన్యం కూడా పెరగలేదు. కానీ రైతులకు ఎరువుల ధరలు పెరిగాయి, యూరియా బ్లాక్ మార్కెట్లో కొనుక్కున్నారు. రైతుకు ఖర్చు పెరిగింది కానీ దిగుబడి పెరగలేదు. గణనీయంగా పడిపోయిన సాగుజగన్మోహన్ రెడ్డి గారి పాలనలో రైతు భరోసా కేంద్రం దగ్గర ట్రక్ షీట్ జనరేట్ అయితేనే ధాన్యం వెళ్లేవి. ట్రక్ షీట్ జనరేట్ అయిన దగ్గరి నుంచి ధాన్యం వచ్చే తేదీ లెక్కించేవాళ్లు. ఈ సంవత్సరం రైతు భరోసా కేంద్రాలు నిర్వీర్యం చేసి మధ్యవర్తుల ద్వారా మిల్లర్లకు చేరిపోయింది. మిల్లర్లు చెప్పిన తేదీకి రైతు భరోసా కేంద్రంలో లోడ్ చేశారు. అంటే వాళ్లకు అనుకూలమైన తేదీల్లో లోడ్ చేయించారు. రవాణా, కాటా కూలీ కానీ గతంలో ఇచ్చేవారు కాదు. గత ప్రభుత్వంలో వాళ్ల ఖాతాలకే డబ్బులు వేయడం మొదలుపెట్టారు. ఈసారి ఈ డబ్బులు కూడా వాళ్లకు అందలేదు. ప్రత్తి విషయానికొస్తే.. ఈ ఏడాది 4.56 లక్షల హెక్టార్లలో సాగు జరిగింది. మొంథా తుపాన్ దెబ్బకు 4 నుంచి 5 క్వింటాల్స్ మాత్రమే ఉత్పత్తి వచ్చింది. దీనికి తోడు రూ.8,110 మద్దతు ధర అయితే క్వాలిటీ లేదని 5 వేల నుంచి 6 వేలకు కూడా కొనుగోలు చేయని పరిస్థితి. అంటే వేల కోట్లు రైతులు నష్టపోయారు. వేరుసెనగ చూస్తే 5.72 లక్షల హెక్టార్లలో సాగు జరగాల్సి ఉంటే ఈ ఏడాది 2.08 లక్షల హెక్టార్లలో మాత్రమే. అంటే కేవలం 42 శాతం మాత్రమే సాగు జరిగింది. గణనీయంగా సాగు పడిపోవడం వల్ల వ్యవసాయ కార్మికులకు పని లేకపోవడం, రైతుకు ఆదాయం పడిపోతాయి. ఆగస్టు వరకూ ఉన్న డ్రై స్పెల్ మూలంగా అనంతపురం, సత్యసాయి, కడప, చిత్తూరు జిల్లాల్లో సాగు 40 శాతానికి పడిపోయింది. కనీస మద్దతు ధరలు లేక తక్కువకు అమ్ముకున్న పరిస్థితి. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో కటాఫ్ డేట్ అయిపోయాక కంది సాగు చేశారు. సరాసరి దిగుబడి తగ్గిపోయిందని ప్రభుత్వ లెక్కలే చెప్తున్నాయి. కర్నాటక ప్రభుత్వం 9.2 లక్షల టన్నులు సేకరణకు అనుమతి తెచ్చుకుంది కానీ మన ప్రభుత్వం1.17 లక్షల టన్నులకు మాత్రమే అనుమతి తెచ్చుకుని సగం పంట రైతు లు అమ్ముకున్నాక సేకరణ మొదలు పెట్టారు.

మొక్క జొన్న మొత్తం రూ.2400 మద్దతు ధర అయితే రైతులు 1400 నుండి రూ.1800కు అమ్ముకున్నారు. మినుములు, పెసలదీ అదే పరిస్థితి. రబీలో వర్షాల కారణంగా రిజర్వాయర్ ల లో, చెరువుల లో నీరు ఉండటం తో సాగు పెరిగింది. రబీ ప్రధాన పంట శనగ ఈ సంవత్సరం షుమారు 5 లక్షల టన్నులు దిగుబడి వచ్చే అవకాశం.. మద్దత్తు ధర 5875 రూ. కానీ ప్రస్తుత మార్కెట్ ధర 5000 రూ. ప్రభుత్వంకు నాఫెడ్ నుండి 94,500 టన్నుల సేకరణ కు మాత్రమే అనుమతి వచ్చింది.. ఇది శనగ రైతులకు చాలా ఇబ్బంది..కనీసం 3 లక్షల టన్ను లకు అనుమతి తెచ్చుకుని కొనుగోలు కేంద్రాలు ఎక్కువ తెరవక పోతే రైతులు తీవ్రం గా నష్ట పోతారు..సీమను హార్టీకల్చర్ హబ్ చేసింది వైఎస్సార్, జగన్ లే

ప్రభుత్వం ఇచ్చిన వీక్లీ రిపోర్ట్ లో 2024-25లో హెక్టార్ కు 1019 కిలోల ఉత్పత్తి జరిగింది. ఈ సంవత్సరం ఉత్పత్తి పెరుగుతుందని వ్యవసాయ మంత్రి చెప్పారు. ఆయన లెక్క ప్రకారం సాగు చూస్తే 4 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుంది. కానీ క్షేత్రస్థాయి పరిస్థితుల్లో తీసుకుంటే రబీలో శెనగపంట దిగుబడి పెరిగింది. 5 లక్షల టన్నులకు పైగా ఉత్పత్తి వచ్చే అవకాశం ఉంది. ఇందులో 95,500 టన్నులు మాత్రమే ప్రొక్యూర్ మెంట్ చేస్తున్నారంటే మెట్ట జిల్లాల్లో రైతులు నష్టపోయే అవకాశం ఉంది. దీని మీద తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టిసారించాలి.

రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. వైఎస్సార్ హయాంలో విద్యుత్ బకాయిల రద్దు, ఉచిత విద్యుత్ ఫైల్ మీద సంతకం పెట్టినప్పుడే ఇది హార్టికల్చర్ హబ్ అయింది. పండ్ల ఉత్పత్తిలో, కూరగాయల ఉత్పత్తి లో, పూల ఉత్పత్తి లో రాయలసీమ జిల్లాలదే అగ్రస్థానం.. గతేడాది సంక్షోభం మొదలైందే హార్టికల్చర్ పంటల నుంచి. ఇదంతా రాయలసీమ ప్రాంతంలోనే జరిగింది.

మార్కెటింగ్ మీద దృష్టిపెట్టకపోవడమే ఇందుకు కారణం. గతంలో వైఎస్సార్ ఉచిత విద్యుత్ ఇస్తే, తిరిగి జగన్మోహన్ రెడ్డి హయాంలోనే పగలు 9 గంటల విద్యుత్ ఇచ్చారు. అంటే రాయలసీమను హార్డికల్చర్ హబ్ గా మార్చింది వైఎస్సార్, జగన్మోహన్ రెడ్డి మాత్రమే. పంటల ఉత్పత్తి లేక సంక్షోభం రావట్లేదు, కేవలం మార్కెటింగ్ లేకే సంక్షోభం వస్తోంది. రూరల్ ఎకానమీ బలహీనంగా ఉంది. రైతులు, వ్యవసాయ కార్మికుల దగ్గర డబ్బులు ఉంటేనే గ్రామీణ ప్రాంతాల్లో చిన్న వ్యాపారులు బాగుంటారు. ఈ 20 నెలల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడా ఎకరం భూమి ధర పెరగలేదు. దీనికి కారణం వ్యవసాయ సంక్షోభమే. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం వ్యవసాయ సంక్షోభంపై దృష్టిసారించాలని కోరుతున్నాం..

# ఎమ్మెల్యేలనూ కూడగడుతున్నారా

హైదరాబాద్, లక్ష్యం న్యూస్:

తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మంత్రి పదవి ఆశించిన ఆయన, అది దక్కకపోవడంతో తన అసంతృప్తిని బాహాటంగానే వెళ్లగక్కుతున్నారు. కేవలం అసంతృప్తి వ్యక్తం చేయడమే కాకుండా, ఒకానొక దశలో ఏకంగా ముఖ్యమంత్రి పదవినే సవాల్ చేసే స్థాయికి ఆయన వ్యాఖ్యలు వెళ్లడం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. మంత్రి పదవి ఇవ్వకుంటే తానేంటో చూపిస్తానన్నట్లుగా ఆయన చేస్తున్న హెచ్చరికలు పార్టీలో అంతర్గత పోరును వీధికెక్కించాయి.రాజగోపాల్ రెడ్డి కేవలం మాటలకే పరిమితం కాకుండా, తెరవెనుక పావులు కదుపుతున్నారనే ప్రచారం కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది. తనకు అనుకూలంగా ఉన్న కొంతమంది ఎమ్మెల్యేలతో ఆయన నిరంతరం చర్చలు జరుపుతున్నారని, అవసరమైతే ఒక వర్గంగా విడిపోయే యోచనలో ఉన్నారని జోరుగా చర్చ సాగుతోంది. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి తన డిమాండ్లను నెరవేర్చుకోవడమే లక్ష్యంగా ఆయన ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ ఆయన చేస్తున్న విమర్శలు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించేలా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాజగోపాల్ రెడ్డి దూకుడుగా వ్యవహరిస్తున్నా, అధిష్టానం ఇప్పటివరకు చూసీచూడనట్లు వ్యవహరిస్తోంది. అయితే, ఇప్పుడు పరిస్థితి చేతులు దాటిపోతోందని, ఆయన ఏకంగా ప్రభుత్వాన్ని బలహీనం చేసే దిశగా అడుగులు వేస్తున్నారని సంకేతాలు అందడంతో హైకమాండ్ అప్రమత్తమైంది. ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు ఈ వ్యవహారాన్ని ఇప్పటికే కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే సహించేది లేదని అధిష్టానం స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పీసీసీ చీఫ్ చేసిన ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. రాజగోపాల్ రెడ్డిని పిలిపించి మాట్లాడతామని, ఆయన అభ్యంతరాలు ఏమిటో తెలుసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఇది ఒక రకంగా రాజగోపాల్ రెడ్డికి ఇస్తున్న చివరి హెచ్చరికగా భావించవచ్చు. సర్దిచెప్పే ప్రయత్నాలు విఫలమైతే, పార్టీ లైన్ దాటి వెళ్తున్న నేతపై కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమనే సంకేతాన్ని పీసీసీ పంపింది. రాజగోపాల్ రెడ్డిని దారికి తెచ్చేందుకు అధిష్టానం త్వరలోనే ఒక స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రానుంది.రాజగోపాల్ రెడ్డి గతాన్ని పరిశీలిస్తే, ఆయన గతంలో కూడా పార్టీని వీడి మళ్ళీ తిరిగి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు ఆయన మళ్ళీ అదే బాట పడతారా లేక మంత్రి పదవి కోసం ఒత్తిడి తంత్రం మాత్రమే ఉపయోగిస్తున్నారా అనేది తేలాల్సి ఉంది. ఒకవేళ ఆయన శాంతించకపోతే, ఆయనపై వేటు వేయడం ద్వారా ఇతరులకు గుణపాఠం చెప్పాలని రేవంత్ రెడ్డి వర్గం భావిస్తోంది. రాజగోపాల్ రెడ్డి వైఖరి పార్టీకి బలమా లేక బలహీనతా అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది. సీనియర్ నేతగా ఆయనకున్న బలాన్ని కాపాడుకుంటూనే, ముఖ్యమంత్రి పీఠాన్ని సవాల్ చేసే ధోరణిని అధిష్టానం ఎలా అణచివేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ ఆయన దారికి రాకపోతే, కాంగ్రెస్ తనదైన శైలిలో ఆయనకు దారి చూపించే అవకాశం మెండుగా ఉంది.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO